95 NEWS
ప్రతిక్షణం ప్రజాక్షేమం కోసం
ఎలక్ట్రానిక్ మీడియా
తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్

95 న్యూస్ e పేపర్

ఎడిటర్ :ఎస్ కె. సిరాజుల్

సంపుటి 03 | సంచిక 233
బుధవారం నవంబర్ 18, 2026 | పేజీలు 8 వెల-5

GOLD FINANCE
మీ బంగారం బ్యాంకుల్లో గానీ
మార్వాడి షాప్స్ ఏ ఇతరఫైనాన్స్ లో
ఉన్నమా డబ్బుతో విడిపించి
మార్కెట్ ధరకు కొనబడును
Ph: 8019645879.

సమ్మక్క సాగర్‌కు ఎన్‌వోసీ ఇవ్వండి..

ఛత్తీస్‌గఢ్ సీఎంను కోరిన రేవంత్

- ఛత్తీస్‌గఢ్ సీఎంతో రేవంత్‌రెడ్డి భేటీ.
- సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు ఎన్‌వోసీ కోరిన సీఎం.
- ఎల్‌నినోతో తెలంగాణలో నీటి అవసరాలు పెరుగుతాయని వివరణ.
- బ్యారేజీలో నీటి నిల్వకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి.
- మిగిలిన అనుమతులకు సహకరించాలని కోరారు.
- సానుకూలంగా స్పందించిన ఛత్తీస్‌గఢ్ సీఎం.

రాయ్‌పూర్: ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. సమ్మక్క సాగర్ ప్రాజెక్ట్‌కు ఎన్‌వోసీ ఇవ్వాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్ ఆయనను కోరారు. ఎల్‌నినోతో తెలంగాణలో నీటి అవసరాలు పెరిగే అవకాశం ఉందని వివరించారు. సమ్మక్క సాగర్ బ్యారేజీలో నీటిని నిల్వ చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మిగిలిన అనుమతులకు సహకరించాలని కోరారు. దీనిపై ఛత్తీస్‌గఢ్ సీఎం సానుకూలంగా స్పందించారు.


2లో

భారత్‌లో అమెజాన్ 65వేల కోట్ల పెట్టుబడి


2లో

సోనియాగాంధీ ఆత్మకథలో తెలంగాణ ప్రస్తావన ఎందుకు లేదు?: కేటీఆర్

- సోనియా ఆత్మకథలో తెలంగాణ ప్రస్తావనేదని ప్రశ్న.
- ప్రజల పోరాటంతోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు.
- తెలంగాణ ఉద్యమ చరిత్రను కాంగ్రెస్ చెరపలేదు.
- కరవులో మూసీ సుందరీకరణ అవసరమా? అని ప్రశ్న.
- కాళేశ్వరం మూడేళ్లలో పూర్తి చేసిన ఘనత కేసీఆర్‌దే.


2లో

ఎల్‌నినో, వరుస తుపాన్లతో

తీవ్ర నష్టాలు..

రాష్ట్రానికి సాయం చేయండి: చంద్రబాబు


2లో

కేంద్రం నుంచి ఏపీకి అందాల్సిన ఆర్థిక సాయం.. రాయలసీమ అభివృద్ధికి కీలకమైన హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టు.. ఈ రెండు అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిల్లీలో కీలక చర్చలు జరిపారు.

తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి..

అభివృద్ధిలో భాగస్వాములు కండి


2లో



కాంగ్రెస్ నయవంచనను
ప్రజలు గుర్తించారు

- కాంగ్రెస్ మ్యానిఫెస్టో హామీలు అమలు కాలేదు.
- అభయ హస్తం.. శూన్య హస్తంగా మారింది.
- ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించలేదు.
- 38 క్యాబినెట్ సమావేశాలైనా హామీలు నెరవేర్చలేదు.

హైదరాబాద్: కాంగ్రెస్ మ్యానిఫెస్టో, ఆ పార్టీ నయవంచనకు మూడేళ్లు పూర్తయిందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు (ఝతీఅంష్ట ఝశీ) విమర్శించారు. మూడేళ్లు గడిచినా ప్రజలకు ఇచ్చిన హామీలకు దిక్కులేదని.. అమలు ఊసేలేదని ఆక్షేపించారు. అభయ హస్తం, శూన్య హస్తం అయిందన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

2లో

'అక్వాన్' తుపానుపై సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్



అమరావతి: 'అక్వాన్' తుపాను పై సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను గమనంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తుపాను గంటకు 3.కి.మీ వేగంతో కదులుతోందని.. ఈ సాయంత్రానికి తీవ్రతపై మరింత స్పష్టత వస్తుందని ఆర్టీజీఎస్ అధికారులు తెలిపారు. విపత్తులు వచ్చాయని భయపడాల్సిన పనిలేదని.. వాటి ప్రభావం ప్రజలపై పడకుండా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. తుపాను ప్రభావిత ప్రాంతాలకు వాతావరణ హెచ్చరికలు పంపాలన్నారు. తమను ఆదుకోవడానికి ప్రభుత్వం, అధికారులు ఉన్నారనే భరోసా కల్పించాలన్నారు.

2లో

మరమ్మతులు చేస్తుండగా గ్యాస్ బ్లోఅవుట్ జరిగింది: ఓఎన్‌జీసీ



మామిడికుదురు: కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం గెద్దాడ సమీపంలో గ్యాస్ బ్లోఅవుట్ ఘటనపై ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఓఎన్‌జీసీ) ప్రకటన విడుదల చేసింది. గ్యాస్ బావి వద్ద ఇవాళ ఉదయం సుమారు 5 గంటల సమయంలో గ్యాస్ లీకైనట్లు సమాచారం అందిన వెంటనే.. అవసరమైన చర్యలను చేపట్టినట్లు తెలిపింది.

2లో

కర్రెగుట్టల్లో మావోయిస్టుల భారీ డంప్ గుర్తింపు



- కర్రెగుట్టల్లో మావోయిస్టుల భారీ డంప్ గుర్తింపు.
- 300కు పైగా బీజీఎల్ గ్రనేడ్ లాంచర్లు స్వాధీనం.
- గ్రేహౌండ్స్‌తో కలిసి పోలీసుల కూంబింగ్.

2లో

చర్ల: ఛత్తీస్‌గఢ్, తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో మావోయిస్టులకు సంబంధించిన భారీ డంప్ లభ్యమైంది. బీజాపూర్ జిల్లా పూజారి కాంకేర్ వద్ద కర్రెగుట్టల్లో తెలంగాణ పోలీసులు దీనిని స్వాధీనం చేసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల నుంచి గ్రేహౌండ్స్ బలగాలతో పోలీసులు అటవీ ప్రాంతంలోకి వెళ్లారు. స్వాధీనం చేసుకున్న డంప్‌లో 300కు పైగా బ్యారెల్ గ్రనేడ్ లాంచర్లు (బీజీఎల్) ఉన్నాయి. చర్ల పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు మాట్లాడారు. తెలంగాణ పోలీసులు ఇంత పెద్ద ఎత్తున బీజీఎల్స్ స్వాధీనం చేసుకోవడం ఇదే తొలిసారన్నారు. మీడియా సమావేశంలో డీఎస్పీ అరుణ్‌కుమార్, సీఐ రాజువర్మ, సీఆర్పీఎఫ్ 141 ఏసీ విక్రమ్ రంజన్, ఎస్సై నర్సిరెడ్డి పాల్గొన్నారు.

సంపాదకీయం

పనిచూపని భారతం.. నిందా?.. నిజమా?

2047.. దీని గురించి ఎక్కువగా చెప్పుకోవాల్సిన అవసరం లేదు. ఆ సంవత్సరం మనకు నిజంగా ఘనమైనదే! ఆనాటికి భారత్ అన్నిరకాలుగా వికసించి, వైభవోపేతంగా మారుతుందని విపరీతంగా ప్రచారం జరుగుతోంది. ఒక సమున్నత లక్ష్యాన్ని సాధించాలంటే దాన్ని ప్రచారం చేయటమూ, ప్రజలను ఆ దిశగా ప్రేరేపించటమూ అన్ని చోట్లా కనపడేదే. దీనికి మన దేశం ఏ రకంగానూ మినహాయింపుకాదు. 2047 నాటికి మనకు స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు అవుతుంది. అన్ని ఆధునిక నాగరికతల్లో వందేళ్లను మైలురాయిగా పెట్టుకుని లక్ష్యాలను ఏర్పరచుకోవటమూ, సాఫల్యవైఫల్యాలను సమీక్షించుకోవటమూ సహజంగానే జరుగుతుంది. వైఫల్యాలను అంగీకరించకపోతే ఆశించిన సాఫల్యాలను పొందలేం. వాటి కోసం సరైన చర్యలనూ తీసుకోలేం. వికసిత భారత్‌లో ఎన్ని పెద్ద లక్ష్యాలైనా ఉండొచ్చు. కానీ ప్రజల దృష్టి నుంచి చూస్తే పనిచేయగలిగిన సామర్థ్యం ఉన్న వారికి పని కల్పించి, గౌరవప్రదమైన జీవితాన్ని అందించటమే అసలైన లక్ష్యంగా ఉండాలి. ఆ దిశగా మన అడుగులు పడుతున్నాయా? లేవా అన్నదే చూడాలి. అలా చూస్తే పరిస్థితులు అంత ఆశాజనకంగా కనిపించటం లేదు. 1960ల తర్వాత ప్రగతిపథంలోకి దూసుకువెళ్లిన హాంగ్‌కాంగ్, సింగపూర్, దక్షిణకొరియా, తైవాన్‌లతో పోల్చితే ఉపాధికల్పనలో భారత్ ఎంతో వెనుకబడి ఉంటుంది. ఆ చిన్న దేశాలతో.. ఎంతో అధిక జనాభాను కలిగి, ఎన్నో వైవిధ్యాలకు నిలయమై, ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థ అమలయ్యే భారత్‌ను పోల్చి చూడటం సమంజసం కాదనే అనుకుందాం. అందులో సహేతుకతనూ ఒకపట్టాన కాదనలేం. మరి ఏ దేశంతో పోల్చిచూసుకోవాలన్న ప్రశ్న మనకు తలెత్తుతుంది. అసలు అభివృద్ధి అంటేనే పోల్చిచూసుకోవటం కదా! దాన్నే మన పాలకులు నిత్యం జపిస్తున్నారు కదా! దేశీయస్థూల ఉత్పత్తి (జీడీపీ) వృద్ధి రేటులో మనం అందరికంటే ముందుంటున్నాం.. విదేశీ పెట్టుబడులూ మనకే ఎక్కువగా వస్తున్నాయి... తయారీరంగంలో అగ్రగామి ప్రపంచ కంపెనీలన్నీ మన వద్దకే వరుస కడుతున్నాయి... డేటా సెంటర్ల ఏర్పాటులో దారులన్నీ భారత్‌కే చేరుకుంటున్నాయి... మొబైల్ ఫోన్ల ఉత్పత్తిలో మొదటి స్థానాన్ని సంపాదించుకుంటున్నాం... లాంటి ఘనమైన ప్రకటనలన్నీ ఇతర దేశాలతో పోల్చిచూసుకునేవే! అంతర్లీనంగా చైనాతో పోల్చిచూసుకోవటమే ఎక్కువగా ఉంటుంది. ఇది రాజకీయనేతలకే పరిమితం కావటం లేదు. మన కార్పొరేట్ రంగమూ, దాంట్లో భాగస్వాములైన వ్యూహకర్తలూ, మేధావులూ, స్వేచ్ఛా వ్యాపారంలో గట్టి నమ్మకం ఉన్న వాళ్లూ చైనాతో ఏదో విధంగా పోలిక తీసుకువస్తూనే ఉన్నారు.

సాధారణ ప్రజల దృష్టి నుంచి చూస్తే చైనాతో అన్నిరంగాల్లో పోల్చుకోవటం అంత తక్షణ అవసరంగా అన్పించదు. వారికి అవసరమయ్యే ఉపాధికల్పనతో పోల్చిచూస్తేనే ప్రయోజనం ఉంటుంది. ప్రజలకు గౌరవమైన ఉపాధి కల్పించటమే అన్నిటికంటే కీలకమైంది. ప్రజాస్వామ్యం అంటే ప్రజలందరికీ ఓటుహక్కు కల్పించటం, అయిదేళ్లకొకసారి ప్రభుత్వాలు శాంతియుతంగా మారటం, బహుళ రాజకీయ పార్టీలు క్రియాశీలకంగా ఉండటం.. మాత్రమే కాదన్న భావన ఎప్పుడో మారిపోయింది. పనిచేయగలిగిన సామర్థ్యం ఉన్న ప్రజలకు ఉపాధి కల్పించటమూ, ఆ సామర్థ్యాన్ని నిరంతరం పెంపొందించే విధంగా తగిన ఏర్పాట్లు చేయటమూ ప్రజాస్వామ్య పాలనకు గీటురాయిగా ఉండాలన్న భావనే ఇప్పుడు ప్రబలంగా ఉంది. ఈ రెండింటినీ నిర్లక్ష్యం చేయటమే అనేక దేశాల్లో యువకులనూ, విద్యార్థులనూ వీధుల్లోకి వచ్చేలా చేస్తోంది. పాఠశాలల్లో టీచర్లు తగినంతగా లేరన్న కారణంతో ఫ్రాన్స్‌లో జెన్‌జీ ఆందోళన వెనుకా అదే ఉంది. నీట్ పరీక్షల్లో అక్రమాలను వ్యతిరేకిస్తూ భారత్‌లో ఆరంభమైన కాక్రోచ్ ఉద్యమం వెనుకా భ్రష్టుపడుతోన్న విద్యారంగంపై ఆక్రోశమే ఉంది. ఉపాధి సామర్థ్యాలను పెంపొందించటంలో విద్యారంగానిదే కీలకపాత్ర అన్నది అందరికీ తెలిసిందే. చైనాతో పోల్చితే మన ఉపాధి సామర్థ్యాలు ఎక్కడో ఉంటాయి. ఆ సామర్థ్యాలను పెంచే విద్యా, నైపుణ్యశిక్షణ రంగాలు కూడా అనుకున్న లక్ష్యాలకు మైళ్లదూరంలోనే నిలిచిపోతున్నాయి. దేశ జనాభాలో యువత అధికంగా ఉండటం భారత్‌కు లభించిన బ్రహ్మాండమైన సదవకాశంగా వర్ణించటం పదిహేనేళ్లుగా విపరీతంగా జరుగుతోంది. దీన్నే 'డెమొగ్రాఫిక్ డివిడెండ్'గా జనాభా నిపుణులూ, ఆర్థికవేత్తలూ వర్ణించారు. వాళ్లు వర్ణించినట్లుగానే 2040 వరకూ మనకు ఆ సదవకాశం ఉంది. వికసిత భారత లక్ష్యం చేరాలంటే ముందుగా దీన్ని ఉపయోగించుకోవాలి. చైనాకూ ఒకప్పుడు ఈ అవకాశం బాగా ఉండేది. దాన్ని చాలా వరకూ పూర్తిగా సద్వినియోగం చేసుకుంది. 2012--2015 మధ్య నాటికి అక్కడ యువకుల సంఖ్య తగ్గి వృద్ధుల సంఖ్య పెరగటం మొదలైంది. అందుకే డెమొగ్రాఫిక్ డివిడెండ్ చైనాలో ముగిసిందనే చెప్పుకోవాలి. కానీ అప్పటికే ఉపాధికల్పనలోనూ, దానికి అవసరమైన సామర్థ్యాల కల్పనలోనూ చైనా గణనీయమైన ప్రగతిని సాధించింది. వ్యవసాయేతర రంగాల్లో ఉపాధికల్పనకు చేయూతనివ్వటంలో చైనాతో సాటిరాగల దేశం 1950 తర్వాత మరొకటి లేదు. దాంతోనే 85 కోట్ల మందిని నాలుగు దశాబ్దాల కాలంలో దారిద్ర్యరేఖకు ఎగువకు తీసుకువెళ్లి మధ్యతరగతిగా మార్చటంలో చైనా చరిత్రను సృష్టించిందని కిషోర్ మహబూబనీ లాంటి వ్యాఖ్యాతలు ఇప్పటికే చాలా వేదికలపై బలంగా చెప్పారు. ఇతర దేశాలను ఆక్రమించుకుని వలసలుగా మార్చుకోకుండా, దీర్ఘకాలిక యుద్ధాలకు దిగకుండా దీన్ని సాధించటం 20వ శతాబ్దపు అద్భుతంగా కిషోర్ వర్ణించారు. సరిహద్దు తగాదాల వల్ల చైనాను నిరంతరం అనుమానంతోనూ, అక్కడ జరిగిన ప్రతి పరిణామాన్నీ శంకించే దృష్టితోనూ చూడటం వల్ల గుణపాఠాలూ నేర్చుకునే అవకాశాన్నీ మనం కోల్పోయాం. అధికారం కోసం ఏదో ఒకటి మాట్లాడే రాజకీయాలు.. నిష్పాక్షిక దృష్టిని మసకబార్చుతాయనటానికి ఇంతకంటే నిదర్శనం మరొకటి లేదు. ఒక మనిషిని గానీ దేశాన్ని గానీ నిరంతరం శత్రుదృష్టితో చూడటం వల్ల ఎప్పుడూ వాస్తవాలకు దూరంగానే ఉండిపోవాల్సి వస్తుంది. చైనా 1949 తర్వాత విద్యా, ఆరోగ్యరంగాల్లో గణనీయంగా పెట్టుబడులు పెట్టింది. అది 1980ల తర్వాత ఆర్థికపురోగతికి చాలా ఉపయోగపడింది. 2000 వరకూ కూడా మనం ఈ రెండు రంగాల్లో పెట్టిన పెట్టుబడులు చాలా తక్కువ. ఆ తర్వాత కొంత పెరిగినా చైనాతో ఏ రకంగానూ పోల్చలేం.

ప్రజాస్వామ్యానికి గీటురాయి ఉపాధి అవకాశాలనూ, అందుకు అవసరమైన సామర్థ్యాలనూ కల్పించటమే అనుకుంటే భారతదేశం చేయాల్సిన ప్రయాణం అసాధారణమైంది. ఇప్పటివరకూ చేసింది ఏ మాత్రమూ సరిపోనిది. చైనాను మించిపోయి జనాభాపరంగా మొదటి స్థానానికి చేరుకున్నా కార్మికశక్తి భాగస్వామ్య రేటులో (లేబర్ ఫోర్స్ పార్టిసిపేషన్ రేట్) ప్రపంచ సగటుకంటే మనం తక్కువగా ఉన్నాం. అంటే పనిచేసే వయస్సులో ఉన్నవాళ్లకి తగిన ఉపాధిని కల్పించటంలో ప్రపంచ సగటుని కూడా చేరుకోలేకపోతున్నాం. దీన్నే పనిచూపించలేని భారతంగా వర్ణిస్తూ ఇటీవలే సంతోష్ మెహరోత్రా, జాజతీ పరీడా 'ఇండియా అవుట్ ఆఫ్ వర్క్' పేరుతో ఒక పుస్తకాన్ని ప్రచురించారు. చదువుకున్న యువతలో నిరుద్యోగం పెరిగిపోవటం ఇబ్బందికర పరిస్థితిని సృష్టిస్తోంది. విద్యార్హతలూ, నైపుణ్యాలున్నా తగిన ఉద్యోగాలు రావటంలేదని భావించటం యువతలో పెరుగుతుంటే.. తమ అవసరాలకు తగిన వ్యక్తులు మార్కెట్‌లో దొరకటంలేదని కంపెనీలు వాపోతున్నాయి. మొత్తంమీద ఉద్యోగకల్పనలో ఎదురవుతున్న దుస్థితి 45 ఏళ్లలోపు వ్యక్తుల్లో ఆత్మహత్యలకు ప్రధానకారణమవుతోంది. ఆత్మహత్యల్లో 66శాతం ఈ వయస్సు వారే ఉంటున్నారు. అన్నిరకాలుగా ఉద్యోగాల కోసం ప్రయత్నించి విసిగిపోయి, పై చదువులను కొనసాగించకుండా, ఏ శిక్షణ పొందకుండా, దొరికిన ఏదో ఒక పనిలో కుదురుకోకుండా (నాట్ ఇన్ ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ ఆర్ ట్రైనింగ్-- నీఈఈటీ) మిగిలిపోతున్న వారి సంఖ్య ప్రమాదకరంగా పెరిగిపోతోంది. నీఈఈటీ వర్గంగా పిలిచే ఇట్లాంటి వాళ్ల సంఖ్య 2021 నాటికే 12.1 కోట్లకు చేరింది. 2017--18లో 5.1కోట్లు ఉన్న ఈ సంఖ్య మూడేళ్లలో రెట్టింపు పైగా పెరిగింది. ఇట్లాంటి వాళ్లు ఎంత పెరిగితే అంతగా సామాజిక వైషమ్యాలకు అవకాశాలూ ఏర్పడతాయి. అసంతృప్తులు తీవ్రభావజాలాల వైపు మొగ్గే విధంగానూ చేస్తాయి. జనరల్ డిగ్రీ పూర్తిచేసిన వాళ్లల్లో నిరుద్యోగిత 30శాతానికి పైగా చేరుకుంది. సాంకేతిక డిగ్రీలు ఉన్న వాళ్ల పరిస్థితీ ఏమంత బాగోలేదు. వాళ్లల్లో కూడా 18 నుంచి 26 శాతం వరకూ ఉద్యోగాల్లేకుండా ఉన్నారు. పోస్టు గ్రాడ్యుయేట్లలోనూ (20 నుంచి 30శాతం) అదే పరిస్థితి కనపడుతుంది. మహిళల పరిస్థితి మరింత ఘోరంగా ఉంది. కార్మికశక్తిలో మహిళల భాగస్వామ్యం ప్రపంచంలో అతితక్కువ ఉన్న దేశాల్లో మనం మొదటి స్థానంలో ఉన్నాం.

వచ్చే పదిహేనేళ్లలో ఏడాదికి కోటి మంది చదువుకున్న యువత ఉపాధి మార్కెట్‌లోకి అడుగుపెడతారు. వీళ్లల్లో 20శాతం మందికి పైగా 12వ తరగతికి పై స్థాయి విద్యను పూర్తిచేసిన వాళ్లే ఉంటారు.

భారత్‌లో అమెజాన్ 65వేల కోట్ల పెట్టుబడి

మొదటిపేజీ తరువాయి

అమెజాన్ సంస్థ భారీ పెట్టుబడి ప్రకటించింది. 2030 నాటికి భారత్‌లో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల్లో 7 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనున్నట్లు వెల్లడించింది. భారత కరెన్సీలో సుమారు రూ.65 వేల కోట్లు పెట్టుబడిగా పెట్టనుంది. దీనిద్వారా తన పునరుత్పాదక ఇంధన పోర్ట్‌ఫోలియోను గణనీయంగా విస్తరించడంతో పాటు, సుస్థిరమైన ఇంధన భద్రతవైపు భారత్ వేస్తున్న అడుగులకు తోడ్పాటు అందించనున్నామని అమెజాన్ వెల్లడించింది. ఇప్పటికే భారత్‌లో ప్రకటించిన 4 బిలియన్ డాలర్ల పెట్టుబడికి ఈ మొత్తం అదనమని పేర్కొంది.

ఈ పెట్టుబడుల ప్రణాళికలో భాగంగా అమెజాన్ మొత్తం 934 మెగావాట్ల (వీఔ) సామర్థ్యం కలిగిన నాలుగు కొత్త పవన, సౌర విద్యుత్ ప్రాజెక్టులను చేపట్టనుంది. వీటిలో కర్ణాటకలో 234 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టు (ఆసియాలో అమెజాన్ అతిపెద్ద ప్రాజెక్టు), కర్ణాటకలోనే 200 మెగావాట్ల సామర్థ్యం గల సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టు, మధ్యప్రదేశ్‌లో 300 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టు, రాజస్థాన్‌లో 200 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టులు చేపట్టనుంది. అమెజాన్ ప్రాజెక్టులు పూర్తయితే దాదాపు 35 లక్షల గృహాలకు సరిపడే విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని అమెజాన్ ఓ ప్రకటనలో పేర్కొంది. 2040 నాటికి నెట్-జీరో కార్బన్ లక్ష్యాన్ని సాధించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. విద్యుత్ వినియోగం ద్వారా వచ్చే కర్బన ఉద్గారాలను 2030 నాటికి 65 శాతం తగ్గించాలనే కొత్త ప్రపంచ లక్ష్యాన్ని ఈ సందర్భంగా అమెజాన్ ప్రకటించింది.

సోనియాగాంధీ ఆత్మకథలో తెలంగాణ ప్రస్తావన ఎందుకు లేదు?: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: సోనియాగాంధీ ఆత్మకథలో తెలంగాణ ప్రస్తావన ఎందుకు లేదని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. మంగళవారం ఆయన మీడియాతో ఇష్టాగోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... "సోనియాగాంధీ ఆత్మలో తెలంగాణ లేదు.. గుండెల్లోనూ లేదు. తెలంగాణ రాష్ట్రం సోనియాగాంధీ భిక్ష కాదు.. ప్రజల పోరాటం ఫలితం. ఉద్యమ ఉప్పెనలో కొట్టుకుపోతామన్న భయంతోనే తెలంగాణ ఇచ్చారు. తెలంగాణ ఆకాంక్షలను కాంగ్రెస్ ఎప్పుడూ రాజకీయ కోణంలోనే చూసింది. ఉద్యమ చరిత్రను కాంగ్రెస్ ఎప్పటికీ చెరిపివేయలేదు.

ముసీలో పది టీఎంసీల నీరు పోస్తామని అంటున్నారు... ఆ నీరు హైదరాబాద్ ప్రజలకు ఇవ్వొచ్చు కదా. కరవులో మూసీ సుందరీకరణ అవసరమా? మేనిఫెస్టోలో ఏం చెప్పారో కాంగ్రెస్ నేతలకు గుర్తు ఉందో... లేదో.. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు, తగిన సమయంలో బుద్ధి చెబుతారు. చివరి వంద రోజుల్లో మాయ చేస్తే సరిపోతుందన్న అహంకారంతో వ్యవహరిస్తున్నారు.. అలాంటి వారికి ప్రజలు గతంలో ఎలా బుద్ధి చెప్పారో చూశాం. డీపీఆర్‌లు వెనక్కు రావడం కాంగ్రెస్ ప్రభుత్వ సామర్థ్యానికి నిదర్శనం. కేసీఆర్ మూడేళ్లలో కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేస్తే... కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్లలో మహారాష్ట్ర సీఎం అపాయింట్ మెంట్ సాధించింది. అసెంబ్లీలో నాపై సీఎం ఆరోపణలు చేసి రెండు నెలలు గడిచిపోయింది. 8వేల ఎకరాల వివరాలు ఇవ్వాలని డిమాండ్ చేశాను.. సీఎం మాటలకు ఇంకా ఏం విలువ ఉంటుంది?ఎర్రవల్లి ఫామ్ హౌజ్ వెయ్యి ఎకరాలు అని చెబుతూ వచ్చారు.. చివరకు 67 ఎకరాలు మాత్రమే అని సీఎం అంగీకరించారు. తెలంగాణకు ప్రథమ విలన్, శత్రువు కాంగ్రెస్ పార్టీయే" అని కేటీఆర్ విమర్శించారు.

కాంగ్రెస్ నయవంచనను ప్రజలు గుర్తించారు

మొదటిపేజీ తరువాయి

గాంధీభవన్ సాక్షిగా ప్రజలకు ఇచ్చిన మాటను ఎందుకు నిలబెట్టుకోలేదని ప్రశ్నించారు. దీనికి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

"తొలి క్యాబినెట్ భేటీలోనే ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామన్న హామీ నీటిమూటగానే మిగిలింది. ఇప్పటివరకు 38 క్యాబినెట్ సమావేశాలు జరిగినా.. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత ఎందుకు కల్పించలేదు? మ్యానిఫెస్టో పేరుతో మాయమాటలు చెప్పి.. అధికారంలోకి వచ్చాక హామీల అమలును గాలికొదిలేశారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలతో అరచేతిలో వైకుంఠం చూపించి, అధికారంలోకి వచ్చాక ఒక్కొక్క హామీకి తూట్లు పొడిచారు. కాంగ్రెస్ నయవంచనను తెలంగాణ ప్రజలు ఇప్పటికే గుర్తించారు. ఇక మిగిలింది తగిన గుణపాఠం చెప్పడమే" అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

మరమ్మతులు చేస్తుండగా గ్యాస్ బ్లోఅవుట్ జరిగింది: ఓఎన్‌జీసీ

మొదటిపేజీ తరువాయి



మరమ్మతు పనులు జరుగుతుండగా గ్యాస్ బ్లో అవుట్ జరిగినట్లు తెలిపింది.

" సమాచారం అందిన వెంటనే ఓఎన్‌జీసీ సిబ్బంది రాజమండ్రి విపత్తు నిర్వహణ బృందాన్ని అప్రమత్తం చేశారు. వారు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకొని తగిన భద్రత, వెల్ కంట్రోల్ చర్యలను ప్రారంభించారు. ముందు జాగ్రత్త చర్యగా బావి చుట్టూ 500 మీటర్ల పరిధిలోని ప్రాంతాన్ని దిగ్బంధించి, సమీపంలోని నివాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. జాతీయ రహదారి 216పై ప్రభావితమైన మార్గంలో వాహనాల రాకపోకలను ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా మళ్లించారు. ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేశారు. ముందుజాగ్రత్త చర్యగా వాటర్ బ్లాంకెట్ (నీటి పొర)ను కూడా ఏర్పాటు చేశారు. సహాయక చర్యల కోసం జిల్లా యంత్రాంగం, సంబంధిత రాష్ట్ర అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటున్నాం" అని ఓఎన్‌జీసీ పేర్కొంది.

మామిడికుదురులో అదుపులోకి వచ్చిన బ్లో అవుట్

గ్యాస్ బ్లో అవుట్ అదుపులోకి వచ్చింది. దీంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. బురద పంప్ చేసి షియర్ ర్యామ్ ఏర్పాటు చేసిన అధికారులు క్రమంగా లీకేజీని అదుపులోకి తెచ్చారు.

తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి..

మొదటిపేజీ తరువాయి

గుజరాత్ పారిశ్రామికవేత్తలకు మంత్రి శ్రీధర్‌బాబు ఆహ్వానం
2047 నాటికి 3 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం
అహ్మదాబాద్‌లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ రోడ్‌షో.. ప్రముఖ పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి భేటీలు

నవంబరు 17: తెలంగాణను ప్రపంచస్థాయి పారిశ్రామిక, పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని ఐటీ, ఎలక్ట్రానిక్స్, పరిశ్రమలు, వాణిజ్య శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. 2047 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 3 లక్షల కోట్ల డాలర్ల స్థాయికి చేర్చాలన్న లక్ష్యంతో తెలంగాణ రైజింగ్-2047 విజన్‌ను రూపొందించామని వెల్లడించారు. ఈ ప్రగతి ప్రస్థానంలో గుజరాత్ పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో పెట్టుబడులకు అపార అవకాశాలున్నాయని, తమ వ్యాపార విస్తరణకు రాష్ట్రాన్ని గమ్యస్థానంగా ఎంచుకోవాలని కోరారు.

డిసెంబరు 7 నుంచి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026లో పాల్గొని రాష్ట్రంలో పెట్టుబడుల అవకాశాలను పరిశీలించాలని పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు.

గుజరాత్ పారిశ్రామికవేత్తలతో మమేకం

అహ్మదాబాద్‌లోని తాజ్ స్కైలైన్ హోటల్‌లో సోమవారం తెలంగాణ ప్రభుత్వం, ఫిక్కీ సంయుక్తంగా నిర్వహించిన ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ రోడ్‌షోలో మంత్రి శ్రీధర్‌బాబు ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గుజరాత్ పారిశ్రామికవేత్తలు దేశంలోనే అత్యంత బలమైన పారిశ్రామిక సంస్థలను నిర్మించారని, వారిలో చాలామంది ఇప్పటికే తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరించారని పేర్కొన్నారు. అన్ని స్థాయిల పెట్టుబడులకు అనువైన పారిశ్రామిక వాతావరణాన్ని రాష్ట్రంలో కల్పిస్తున్నామని తెలిపారు. గుజరాత్ వ్యాపారవేత్తలు తెలంగాణతో కలిసి ఎదగాలని, రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

పెట్టుబడుల అవకాశాలపై ప్రజెంటేషన్

తెలంగాణలో అందుబాటులో ఉన్న పారిశ్రామిక మౌలిక వసతులు, పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం, వివిధ రంగాల్లో అవకాశాలను రాష్ట్ర అధికారుల బృందం గుజరాత్ పారిశ్రామికవేత్తలకు వివరించింది. తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ ఎండీ శశాంక, పరిశ్రమలు, వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి ప్రజెంటేషన్లు ఇచ్చారు.

ఇప్పటికే తెలంగాణలో పరిశ్రమలు నిర్వహిస్తున్న సంస్థల ప్రతినిధులు తమ పెట్టుబడి అనుభవాలను వివరించారు. రాష్ట్రంలో వ్యాపార కార్యకలాపాల విస్తరణకు ఉన్న అవకాశాలు, పారిశ్రామిక అనుకూలతలను ప్రస్తావించారు.

ప్రముఖ సంస్థల ప్రతినిధులతో భేటీలు

రోడ్‌షో అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు గుజరాత్‌కు చెందిన ప్రముఖ పారిశ్రామిక సంస్థల ప్రతినిధులతో విడివిడిగా సమావేశమయ్యారు. ఇంధన, ఔషధ, వస్త్ర, రసాయన, ఆహార శుద్ధి, సాంకేతిక రంగాలకు చెందిన సంస్థల ఉన్నతాధికారులతో చర్చించారు. తెలంగాణలో కొత్త పెట్టుబడులు పెట్టడం, ఇప్పటికే ఉన్న వ్యాపార కార్యకలాపాలను విస్తరించడం, రెండు రాష్ట్రాల మధ్య పారిశ్రామిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంపై చర్చలు జరిపారు.

కార్యక్రమంలో ఫిక్కీ గుజరాత్ రాష్ట్ర మండలి సభ్యుడు, బ్లూక్రాఫ్ట్ ఆగ్రో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిద్ధార్థ్ చౌధరి, ఫిక్కీ గుజరాత్ రాష్ట్ర మండలి డైరెక్టర్ బిజు నంబూదిరిలు కూడా పాల్గొన్నారు.

'అక్వాన్' తుపానుపై సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్

మొదటిపేజీ తరువాయి

ఆ రెండు రోజులూ గండమే

"ఇటీవల కాలంలో రాష్ట్రాన్ని మూడో తుపాను తాకుతోంది. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సిబ్బంది ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు ఈ సమాచారం పంపాలి. చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలినా వెంటనే క్లియర్ చేయాలి. ప్రభావిత ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలి. తుపానుతో కురిసే భారీ వర్షాలకు చెరువులు, కాలువలకు గండ్లు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి" అని సీఎం దిశానిర్దేశం చేశారు.

ఎల్‌నినో, వరుస తుపాన్లతో తీవ్ర నష్టాలు..

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: కేంద్రం నుంచి ఏపీకి అందాల్సిన ఆర్థిక సాయం.. రాయలసీమ అభివృద్ధికి కీలకమైన హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టు.. ఈ రెండు అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిల్లీలో కీలక చర్చలు జరిపారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో భేటీ అయిన సీఎం.. రాయలసీమ హార్టికల్చర్ హబ్‌కు సంబంధించి ఇప్పటికే సిద్ధం చేసిన ప్రతిపాదనలను కార్యరూపంలోకి తీసుకురావాలని కోరారు. వరుస తుపాన్లు, ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రం ఎదుర్కొంటున్న నష్టాలు, ఆర్థిక ఇబ్బందులను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అర్నబ్, మరుసు తుపాన్ల వల్ల జరిగిన నష్టంపై ఇప్పటికే కేంద్రానికి సమగ్ర వివరాలు పంపిన విషయాన్ని గుర్తుచేశారు. ఎల్‌నినో పరిస్థితుల కారణంగా తలెత్తిన సమస్యలను వివరించి.. రాష్ట్రానికి అవసరమైన ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. సీఎం వెంట రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఉన్నారు.

ఆడబిడ్డపై ఇలాంటి నిందలా?.. జగన్‌పై షర్మిల ఆగ్రహం

అమరావతి: తండ్రి వయసున్న చంద్రబాబుకు శుభలేఖ అందిస్తే చెట్టపట్టాల్ అంటారా? ఆత్మీయ సంబంధాలని అంటగడతారా?ఇది వావి వరసలు తెలిసినోడు చేసే పనేనా? సమాజం పట్ల విలువలు ఉన్నోడు రాసే రాతలేనా?మనిషై పుడితే ఆడబిడ్డ మీద వేసేవి ఇలాంటి నిందలా?.. అని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల(గౌ హ్యుతీఎఅశ్రీఘ) మండిపడ్డారు. తనపై సాక్షి పత్రికలో రాసిన కథనంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. "పెళ్లి పిలుపులోనూ రాజకీయ కోణం వెదుకుతారా?ఆనాడు తన పిల్లల పెళ్లిళ్లకు చంద్రబాబును వైఎస్ ఆహ్వానించారు. అంటే ఆయన కూడా చంద్రబాబుతో చెట్టపట్టాల్ వేసుకొని తిరిగినట్లా? ఆడబిడ్డలపై నీలాపనిందలు వేయడమే జగన్ పత్రిక విధానమా?ఇది వైకాపా అండ్ కో నీచపు బుద్ధికి, దిగజారుడు సంస్కారానికి పరాకాష్ఠ. ఇలాంటి రాతలకు సంజాయిషీ జగన్ ఇస్తారా.. సాక్షితో ఇప్పిస్తారా?సాక్షి దినపత్రికలో రాసిన కథనం తీవ్ర అభ్యంతరకరం. నాకు, నా కుటుంబానికి జరిగిన వ్యక్తిత్వ హననం. అక్కచెల్లెమ్మల మీద అమితమైన ప్రేమ అని చెప్పే మీరు.. మీ పత్రికలో ఇలాంటి చెట్టపట్టాల్ వార్తను ఎలా సమర్థించుకుంటారు?ఒక ఆడబిడ్డ మీద నీలాప నిందలు వేయడమా మీ పత్రిక విధానం? తల్లి, చెల్లి అనే భేదం లేకుండా బురద రాతలు రాయించడమే మీ అజెండా?ఇది మీరే దగ్గరుండి రాయించిన రోత రాతలా? సమాధానం చెప్పాలి.

మండల కేంద్రాల లో ఆతుకూరి మొల్లమాంబ విగ్రహాల ఏర్పాటుకు మంత్రి జూపల్లికి వినతి..

- పానగల్, వీపనగండ్ల, చిన్నంబావి మండలాల కుమ్మర సంఘం నాయకుల అభ్యర్థన...
- మొల్లమాంబకు గౌరవం.. కుమ్మర కుటుంబాలకు భరోసా కల్పించాలి..
- కుమ్మరి సంప్రదాయ వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న కుటుంబాలకు ప్రభుత్వ ప్రోత్సాహం చూపాలి..
- కుమ్మర మట్టి నిల్వ చేసుకునేందుకు ప్రత్యేక స్థలాల కేటాయించాలి..
- కుమ్మర కుటుంబాలకు ఆర్థిక చేయూత, సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి..
- విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో కుమ్మర యువతకు ప్రత్యేక ప్రోత్సాహం రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలి..

95న్యూస్:వనపర్తి జిల్లా ప్రతినిధి, (వీపనగండ్ల) నవంబర్ 17

తెలుగు సాహిత్య రంగంలో తనదైన రచనా శైలితో చిరస్థాయిగా నిలిచిన మహాకవయిత్రి ఆతుకూరి మొల్లమాంబకు తగిన గుర్తింపు, సముచిత గౌరవం కల్పించే దిశగా ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నాయకులు విజ్ఞప్తి మేరకు,వనపర్తి జిల్లా ప్రతి మండల కేంద్రంలో మొల్లమాంబ విగ్రహాలను ఏర్పాటు చేసి, ఆమె సాహిత్య వైభవాన్ని భావితరాలకు





పరిచయం చేయాలని కోరారు. అదే విధంగా కుమ్మర సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అండగా నిలవాలని అభ్యర్థించారు.మంగళవారం వీపనగండ్ల మండల కేంద్రంలో నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (ం=ఖూ) వనపర్తి జిల్లా పానగల్, వీపనగండ్ల, చిన్నంబావి మండల కుమ్మర కమిటీ నాయకులు ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలు, అభ్యర్థనలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కుమ్మర సంఘం అధ్యక్షుడు రాములు,గౌరవ అధ్యక్షుడు సూర్యవంశం వెంకటస్వామి మాట్లాడుతూ.. ఆతుకూరి మొల్లమాంబ తెలుగు సాహిత్యానికి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.సరళమైన, సులభమైన తెలుగు భాషలో రామాయణాన్ని రచించి సామాన్య ప్రజలకు సైతం సాహిత్య మాధుర్యాన్ని చేరువ చేసిన గొప్ప కవయిత్రి అని వివరించారు. అటువంటి మహనీయురాలి చరిత్ర, సాహిత్య ప్రతిభ అందరికీ తెలిసేలా మండల కేంద్రాల్లో ఆమె విగ్రహాలను ఏర్పాటు చేయడం ఎంతో సముచితమని పేర్కొన్నారు. ఇందుకు ప్రభుత్వం అవసరమైన సహకారం అందించాలని మంత్రిని కోరారు.అలాగే తరతరాలుగా సంప్రదాయ కుమ్మర వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న కుటుంబాలకు ప్రభుత్వ ప్రోత్సాహం ఎంతో అవసరమని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వృత్తిదారులు తమ ఉపాధిని మెరుగుపరుచుకునేందుకు ఆధునిక పనిముట్లు, విద్యుత్‌తో పనిచేసే కుండల తయారీ చక్రాలను అందించాలని విజ్ఞప్తి చేశారు. మట్టి నిల్వ చేసుకునేందుకు అనువైన స్థలాలను కేటాయించడంతో పాటు కుమ్మర కుటుంబాలకు ప్రత్యేక ఆర్థిక సహాయం, సబ్సిడీ రుణాలు అందించి వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చూడాలని కోరారు.కుమ్మర సామాజిక వర్గానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో తగిన ప్రాధాన్యత కల్పించాలని, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో యువతకు మరిన్ని అవకాశాలు అందించాలని సూచించారు. సంప్రదాయ వృత్తిని ఆధునిక పద్ధతులతో అభివృద్ధి చేసుకునేందుకు అవసరమైన శిక్షణ, ఆర్థిక చేయూత అందిస్తే అనేక కుటుంబాలకు స్థిరమైన ఉపాధి లభిస్తుందని వివరించారు. అంతేకాకుండా కుమ్మర సంఘాల అభివృద్ధికి, సామాజిక భవనాల నిర్మాణానికి ప్రభుత్వ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఆతుకూరి మొల్లమాంబ మన సామాజిక వర్గానికి గర్వకారణమని, ఆమెకు తగిన గుర్తింపు లభించడం ద్వారా సమాజంలో స్ఫూర్తి, సాంస్కృతిక చైతన్యం మరింత పెరుగుతుందని నాయకులు పేర్కొన్నారు. మొల్లమాంబ విగ్రహాల ఏర్పాటు, కుమ్మర వృత్తి పరిరక్షణ, సామాజిక వర్గ అభ్యున్నతి అంశాలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి జూపల్లి కృష్ణారావును కోరారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు, పానగల్, వీపనగండ్ల, చిన్నంబావి మండలాల కుమ్మర సంఘం నాయకులు, వివిధ గ్రామాలకు చెందిన కుమ్మర సామాజిక వర్గ ప్రతినిధులు పాల్గొన్నారు

పింఛన్లపై కాంగ్రెస్ మోసం - మండిపడ్డ ఉద్యమకారుడు మల్లికార్జున యాదవ్



హైదరాబాద్ : నవంబర్ 17, (95 న్యూస్)

ఎన్నికల్లో వృద్ధులకు, వితంతువులకు 4000, వికలాంగులకు 6000 రూపాయల పింఛన్ ఇస్తామని గొప్పలు చెప్పి, అధికారంలోకి వచ్చాక తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన 2016 రూపాయలనే కొనసాగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని ఉద్యమకారుడు మల్లికార్జున్ యాదవ్ ధ్వజమెత్తారు. అంబర్‌పేట్ గోల్నాకలోని మహారాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్‌లో నూతనంగా మంజూరైన పింఛన్‌దారులకు పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ యాదవ్ మాట్లాడుతూ ... కేసీఆర్ 500 ఉన్న పింఛన్‌ను 2016కు పెంచి పేదలకు అండగా నిలిచారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే 4000 చేస్తామని హామీ ఇచ్చి మూడేళ్లు కావస్తున్నా ఒక్క రూపాయి కూడా పెంచలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీ ఒక్కటి కూడా నెరవేరడం లేదని, ఇంకా చాలామందికి పింఛన్లు రావాల్సి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని మల్లికార్జున్ యాదవ్ డిమాండ్ చేశారు. అనంతరం బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే టి.ఆర్.ఆర్

95 న్యూస్ పరిగి

పరిగి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆసరా పెన్షన్లను అర్హులైన పేదలకు ఆర్థికంగా భరోసా కల్పించడానికి ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం కే.ఏ.ఆర్ ఫంక్షన్ హాల్ లో పింఛన్ల పత్రాలను,పంపిణీ చేసిన పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మైనారిటీలకు సబ్సిడీపై బ్రైలరింగ్ మిషన్ల ను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు.వారు మాట్లాడుతూ...గతంలో కాకుండా కొత్త పథకం ద్వారా పరిగి పట్టణానికి చెందిన 297 మంది,పరిగి మండలానికి చెందిన 486 మంది లబ్ధిదారులకు పింఛన్ల మంజూరు చేయడం జరిగిందని అన్నారు.ప్రతి నెల 21 లక్ష 89 వేల పేమెంట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.నియోజకవర్గంలో ఇంత పెద్ద ఎత్తున పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం అని వారు అన్నారు.ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందని



అన్నారు.పరిగి నియోజకవర్గంలో గత ప్రభుత్వం ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా నిర్మించలేదని, గత సంవత్సరంలో 3500 ఇందిరమ్మ ఇల్లు, ఇప్పుడు 2500 ఇల్లు కట్టించింది అని అన్నారు.ఇంకా రాబోయే రెండు సంవత్సరాలలో 4000 ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. నూతన పెన్షన్ పత్రాలు పొందిన లబ్ధిదారులందరికీ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా నవంబర్ 19వ తేదీ సాయంత్రం లోపు నేరుగా వారు బ్యాంకు ఖాతాలో పెన్షన్ డబ్బులు జమవుతాయని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పార్థసారథి పంతులు,మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్,వైస్ చైర్మన్ హనుమంతు కమల్, మున్సిపల్ కమిషనర్ కే. మల్లేష్,తాసిల్దార్ వెంకటేశ్వరి,పరిగి ఎంపీడీవో,పట్టణ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,మండల అధ్యక్షులు వెంకట్ రాములు ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయూబ్, కౌన్సిలర్లు ఆరిఫ్ పటేల్, యూసుఫ్,ఎజాస్,బాదాం అఖిల శ్రీనివాస్,అక్కమ్మ బాలరాజ్,లక్ష్మి చంద్రయ్య, కోఆప్షన్ సభ్యులు కమల ఆనంద్,అక్బర్ హుసేన్, ఆనం ఆంజనేయులు, పిఎసిఎస్ డైరెక్టర్లు వెంకటేష్,నాగ వర్ధన్, హరిచంద్ర నాయక్, తౌరియా నాయక్,గండు వెంకటేష్,జాఫర్ పల్లి సర్పంచ్ మహేష్, గడిసింగాపూర్ సర్పంచ్ అలవేలు నరసింహులు,గొల్ల మల్లేష్, రాధాకృష్ణారెడ్డి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ఆలయంలో స్వాములకు అన్న వితరణ కార్యక్రమం



95 న్యూస్ పరిగి

పరిగి పట్టణంలో గల శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా అయ్యప్ప దీక్ష మాల ధారణ భక్తులకు అన్న వితరణ(బిక్ష) ఏర్పాటు చేసిన ఆకుతోట గణేష్.అనంతరం వారికి దేవాలయ కమిటీ గురుస్వాములు శాలువాతో ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ...కార్తీక మాసం ప్రారంభం కావడంతో అన్న వితరణ కార్యక్రమం ప్రారంభం చేయడం జరిగిందని తెలియజేశారు.అన్న వితరణ కార్యక్రమంలో మాలాధారణం చేసిన భక్తులందరూ పాల్గొని స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరిశీచారు.ఈ కార్యక్రమంలో ప్రకాష్ గురుస్వామి,జ్యోతిర్లింగం గురుస్వామి,వెంకటేష్ గురుస్వామి,అంజి గురుస్వామి,రాఘవేందర్ రెడ్డి గురుస్వామి,హరి గురుస్వామి,తదితర స్వాములు పాల్గొన్నారు.

50 ఏళ్ల ప్రస్థానానికి స్వర్ణోత్సవ సంబరాలు

ఎమ్మెల్యే ముఠాగోపాల్, కాలేరు వెంకటేష్ లకుఆహ్వాన పత్రిక అందజేత

సికింద్రాబాద్ నవంబర్ 17 (95 న్యూస్)

గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించనున్న స్వర్ణోత్సవ వేడుకలకు ఎమ్మెల్యేలు ముఠాగోపాల్, కాలేరు వెంకటేష్ లను సంఘం ప్రతినిధులు ఘనంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షులు మంద జగన్ మాట్లాడుతూ..గత 50 సంవత్సరాలుగా గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం పద్మశాలి సమాజ ఐక్యత, సంక్షేమం, అభివృద్ధి, సామాజిక చైతన్యం కోసం విశేష కృషి



చేస్తూ ముందుకు సాగుతోందని సంఘం ప్రతినిధులు తెలిపారు.

ఐదు దశాబ్దాల ప్రస్థానాన్ని గుర్తు చేసుకుంటూ నిర్వహిస్తున్న ఈ స్వర్ణోత్సవ వేడుకలు పద్మశాలి సమాజానికి ప్రత్యేక గుర్తింపుగా నిలవనున్నాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు కత్తుల సుదర్శన్ రావు, ఉపాధ్యక్షులు శంకర్ గారి నర్సింగరావు, కోశాధికారి ఎలగందుల అంజయ్య, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు మంద మురళి. మర్పల్లి రవి ముషీరాబాద్ నియోజకవర్గ పద్మశాలి సంఘం అధ్యక్షులు అతినగరం సుదేష్, ముషీరాబాద్ పద్మశాలి ప్రజా సంఘం అధ్యక్షులు తలకొక్కడుల సంజీవ, ప్రధాన కార్యదర్శి పున్న సత్యనారాయణ, ఎయిర్‌టెల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

యువత సామాజిక సేవలు, దైవభక్తికి ప్రాధాన్యత ఇవ్వాలి: కె. యమున



తార్నాక, నవంబర్ 17 : (95 న్యూస్)

యువత నిత్య జీవితంలో విద్య, ఉద్యోగ, ఇతర దైనందిన కార్యక్రమాలతో పాటు సామాజిక సేవలు, దైవభక్తికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని ప్రముఖ న్యాయవాది, సామాజిక సేవకురాలు, జ్ఞాన నిధి సేవ ట్రస్ట్ అధ్యక్షురాలు కె. యమున కోరారు.కార్తీక మాసాన్ని పురస్కరించుకుని,16 నవంబర్, 2026, న , నాగార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, తార్నాక, లో, కార్తీక దీపోత్సవాన్ని, కె. యమునా అధ్వర్యంలో, అత్యంత ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా కార్తీక మాసం విశిష్టతను, దీపారాధన ప్రాముఖ్యతను వివరించారు.కార్తీక మాసంలో శివకేశవులకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు, నోములు, వ్రతాలు నిర్వహించడం వల్ల కోరుకున్న కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసమని తెలిపారు.ఈ మాసములో మాత్రమే, విశిష్టమైన, వన భోజన కార్యక్రమాలు, సామూహకంగా, జరుపుకునే, సాంప్రదాయము ఉన్నది.ఈ మాసంలో ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం దీపారాధన చేయడంతో పాటు ఆకాశదీపం వెలిగించడం ఎంతో విశిష్టమైన ఆచారమని పేర్కొన్నారు.

ఆకాశదీపం వెలిగించడం వల్ల పక్షులు, కీటకాలు సైతం ఆ దీపకాంతిని దర్శించుకుంటాయని పురాణ సంప్రదాయాల్లో పేర్కొనబడిందని వివరించారు. కార్తీక మాసంలో భక్తిశ్రద్ధలతో పూజలు, దీపారాధనలు చేయడం వల్ల పాపకర్మల నుంచి విముక్తి లభిస్తుందని పురాణ విశ్వాసమని తెలిపారు.ఈ మాసంలో శివకేశవులను ఆరాధించడం వల్ల కీర్తి, ప్రతిష్ట, వివేకం, విజ్ఞానం, ఐశ్వర్యం కలుగుతాయని భక్తుల నమ్మకమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో పాటు సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ మసన చెన్నప్ప, ప్రొఫెసర్ . టి. తిరుపతి రావు, , డా . మోహన్ రావు, జ్ఞాన నిధి సేవ ట్రస్ట్ , సభ్యులు ప్రేమలత, మంజుల, శ్రీదేవి, కుముదిని గారు, రమ, కామాక్షి , తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్ వద్ద తల్లీబిడ్డ అదృశ్యం

- ఆందోళనలో కుటుంబ సభ్యులు -- పోలీసుల దర్యాప్తు ప్రారంభం

95న్యూస్ చేగుంట ప్రతినిధి , నవంబర్ 17



మెదక్ జిల్లా చేగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మహిళ తన రెండేళ్ల చిన్నారితో కలిసి అదృశ్యమైన ఘటన కలకలం రేపింది.

వివరాల్లోకి వెళితే.. రాజుపల్లి గ్రామానికి చెందిన బీర్ల అఖిల (22), భర్త నరసింహులు, మంగళవారం (17-11-2026) ఉదయం సుమారు 10:30 గంటల సమయంలో చేగుంట రైల్వే గేట్ సమీపంలోని, చేగుంట పోలీస్ స్టేషన్ ఎదుట ఉన్న బస్టాప్ వద్ద తన రెండేళ్ల కుమార్తె రక్షితతో కలిసి కనిపించకుండా పోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అఖిల భర్త బీర్ల నరసింహులు, తండ్రి సత్తయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు చేగుంట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఆచూకీ తెలిసిన వాలు పోలీస్ స్టేషన్ ని సంప్రదించగలరు

బాల్యవివాహాల నిర్మూలనపై కళా ప్రదర్శన

నారాయణ పేట జిల్లా నవంబర్ 17,(95 న్యూస్):



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా మహిళా శిశు వయోవృద్ధుల విభిన్న ప్రతిభావంతుల శాఖ ఆధ్వర్యంలో జనరంజని కల్చరల్ అసోసియేషన్ కళాకారులు మంగళవారం ఉదయం నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో బాల్యవివాహాల నిర్మూలన గురించి కళాకారులు కళా ప్రదర్శనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాకారులు పల్లె జానపదాలు ద్వారా బాల్యంలో పసుపు తాడు – బతుకంతా ఉరితాడు అవుతుందని అందుకోసం తల్లిదండ్రులు గ్రామ పెద్దలు అన్ని కులాల పూజారులు అమ్మాయికి 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే అబ్బాయికి 22 సంవత్సరాలు నిండిన తర్వాతనే పెళ్లిళు చేయాలని సూచించారు. అదేవిధంగా బాలబాలికలను ఇద్దరినీ ఉన్నత విద్యలు చదివించాలని వారి కాళ్ళ మీద వాళ్లు నిలబడే వరకు వారికి వివాహాలు చేయరాదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాకారులు రవిశంకర్, నరసింహ, చెన్నయ్య, యాదగిరి,కాశీనాథ్, డి డబ్ల్యు ఓ సిబ్బంది నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

అర్హులకే సంక్షేమ పథకాలు

చేయూత పథకంతో పేదలకు భరోసా

-- ఏఎంసీ చైర్‌పర్సన్ తిరుపతమ్మ



నడిగూడెం: ప్రభుత్వ పథకాల అమలులో రాజకీయాలకు తావులేకుండా అర్హులైన పేదలందరికీ ప్రాధాన్యం ఇస్తున్నామని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ తెలిపారు. మంగళవారం నడిగూడెం మండలంలోని కరివిరాల, రత్నవరం గ్రామాల్లో పర్యటించిన ఆమె, చేయూత పథకం కింద కొత్తగా పింఛన్లు మంజూరైన వారికి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, భవిష్యత్తులో చేయూత పింఛన్ల మొత్తాన్ని రెట్టింపు చేసే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తోందని తెలిపారు.
గత పాలనలో సంక్షేమ పథకాల పంపిణీ అధికార పార్టీకి అనుకూలంగా సాగిందని విమర్శించిన తిరుపతమ్మ, ప్రస్తుతం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకాల ఫలాలు అందేలా చర్యలుతీసుకుంటున్నామన్నారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు సహకరించాలని కోరారు. గత ప్రభుత్వ అవకతవకలను ప్రజలు మరచిపోలేదని, రాబోయే రోజుల్లో టీఆర్ఎస్‌కు ప్రజలే తగిన సమాధానం చెబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మొక్క బిక్షపతి, జిల్లా కార్యదర్శి, కరివిరాల మాజీ సర్పంచ్ గుర్రం నీలిమ గాంధీ, సర్పంచులు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

బి ఆర్ యస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి ఆర్ ను

కలిసిన బోధన్ బి ఆర్ యస్ నాయకులు



బోధన్: నియోజకవర్గానికి చెందిన బి ఆర్ యస్ పార్టీ నాయకులు హైదరాబాద్ లోని పార్టీ కార్యాలయం అయిన తెలంగాణా భవన్ లో బి ఆర్ యస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అయినా కే టీ ఆర్ ను కలిసి పుష్ప గుచ్చశీ అందజేశారు. ఈ సందర్భంగా కే టి ఆర్ బోధన్ నియోజకవర్గ బి ఆర్ యస్ రాజకీయ కార్యాకలాపాల లపైన అడిగి తెలుసుకున్నారని పేర్కొన్నారు. మరో రెండు సంవత్సరాలు కష్ట పడితే రాష్ట్రంలో వచ్చేది బి ఆర్ యస్ ప్రభుత్వమే అని నాయకులు, కార్యకర్తలు అధైర్యపడకుండా పార్టీ కార్యాకలాపాల్లో చురుకుగా పాల్గొనాలని కె టి ఆర్ చెప్పారనితెలియజేసారు.ఈ సందర్భంగా బోధన్ నియోజకవర్గ తాజా రాజకీయ పరిణామాలను కె టి ఆర్ కి వివరించామని పేర్కొన్నారు బోధన్ నియోజకవర్గం నుండి కె టి ఆర్ ను కలిసిన వారిలో బి ఆర్ యస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గౌతమ్ ప్రసాద్, బోధన్ పట్టణ యస్సి సెల్ అధ్యక్షుడు నరేష్ బి ఆర్ యస్ సీనియర్ నాయకుడు శివ మొదలైన వారు వున్నారు.

పాత పెన్షన్ విధాన సాధనకై ధర్మదిక్ష చేపట్టిన

ఉద్యోగ,ఉపాధ్యాయులు

నిజామాబాద్ నగరంలోని పాత కలెక్టరేట్ కార్యాలయం వద్ద వున్న ధర్నా శిబిరం నందు టీఎస్ సిపిఎస్ ఈ యు ఆధ్వర్యంలో ఓపిఎస్ సాధనే లక్ష్యంగా నిర్వహించిన ధర్మదీక్ష కార్యక్రమంలో జిల్లాలోని ఉద్యోగ ఉపాధ్యాయులు సాధారణ సెలవులు పెట్టి దీక్షా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి పిఆర్టియు జిల్లా





అధ్యక్షులు అంబెల్లి శంకర్ మాట్లాడుతూ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తూ ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ని అమలుపరచాలనిప్రభుత్వం చెప్పిన విధంగా త్వరగాకమిటీ వేసి ఓ పి ఎస్ ను అమలుపరచాలని తెలియజేశారు. రిటైర్ అయిన సిపిఎస్ ఉద్యోగులకు కేవలం రెండు మూడు వేల రూపాయలే పెన్షన్ వస్తుందని దానివల్ల వాళ్ళ యొక్క కుటుంబాలు నడవలేని పరిస్థితుల్లో ఉన్నాయని చెప్పారు. చనిపోయిన సిపిఎస్ ఉద్యోగుల కుటుంబాల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని తెలియజేశారు.ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వెంటనే ఓ పి ఎస్ ని అమలు పరచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ సి పి ఎస్ ఈ యు అధ్యక్షులు విక్రమ్ ప్రధాన కార్యదర్శి గోపాల్, పిఆర్టియు వివిధ సంఘాల మండలాల అధ్యక్ష కార్యదర్శులు రాములు, వరప్రసాద్ లక్ష్మీనారాయణ సతీష్,ప్రవీణ్,సుంకరి నరేష్ , సోమయ్య గారి నరేష్, రోహిత్, ప్రసాద్, షరీఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

అడవి ఆముద కాయలు తిని 9

మంది విద్యార్థులు అస్వస్థత

విద్యార్థులను పరామర్శించిన పరిగి ఎమ్మెల్యే





95 న్యూస్ పరిగి
పరిగి మండలం ఇబ్రహీంపూర్ తండాలోని రూప్ సింగ్ నాయక్ తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న అడవి ఆముద కాయలు తిని 9 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు.
వెంటనే విద్యార్థులను పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.ఈవిషయం తెలుసుకున్న పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ సర్ డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆసుపత్రికి చేరుకుని చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు.విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.విద్యార్థులు ఎవరూ ఆందోళన చెందవద్దని తల్లిదండ్రులకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో పరిగి పట్టణ అధ్యక్షులు జి.రామకృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు జి.వెంకట రాములు తదితరులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు శు

భాకాంక్షలు తెలిపిన బేరి రామచందర్

యాదవ్



95 న్యూస్
ప్రజా నాయకుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రతినిత్యం ప్రజల మధ్యన ఉంటూ ప్రజల మన్ననలు పొందుతున్న నవీన్ యాదవ్ కి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఆనందంగా జీవించాలని మునుముందు ఉన్నత పదవులు రావాలని కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి పదవి ఇవ్వాలని బీసీ సంఘాల తరపున కాంగ్రెస్ పార్టీకి డిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు తెలుగు ఐలేష్ యాదవ్,బీసీ సంఘాల రాష్ట్ర నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందేలా కుమార్ యాదవ్, యాదవ సంఘం నాయకులు, బీసీ సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని నవీన్ యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు.

చలో సిద్దిపేటలో జరగనున్న సీఎం రేవంత్

రెడ్డి బహిరంగ సభను విజయవంతం

చేయండి :

కాంగ్రెస్ పార్టీ నాయకులు

అజీజ్ ఖురేషి

95 న్యూస్ సంగారెడ్డి జిల్లా స్టాపర్ గోపాల్,



హత్నూర మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అనుబంధ సంఘాల సభ్యులకు మరియు ప్రజలకు హృదయపూర్వక విజ్ఞప్తి.
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తేదీ 19-11-2026 (గురువారం) సాయంత్రం 5:00 గంటలకు సిద్దిపేటలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారు. ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు, ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధికి సంబంధించి ముఖ్యమంత్రి కీలక సందేశాన్ని అందించనున్నారు.
ఈ చారిత్రాత్మక బహిరంగ సభను నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి నాయకత్వంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. కావున హత్నుర మండలంలోని ప్రతి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, యువజన, మహిళా, (ఎన్ఎస్‌యూ ఐ) మైనార్టీ , బిసి, ఎస్సీ ,ఎస్టీ,కిసాన్ కాంగ్రెస్ కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున సిద్దిపేటకు తరలిరావాలి

కూచిపూడి నృత్య ప్రదర్శనలో ధన్వాడ

వాసికి ప్రథమ బహుమతి..

కాశీ విశ్వేశ్వరుని సన్నిధిలో ప్రతిభ చాటిన దండిగి అనురాధ.. గ్రామస్తుల అభినందనలు..

నారాయణ పేట జిల్లా నవంబర్ 17,(95 న్యూస్):



నారాయణపేట జిల్లా ధన్వాడ గ్రామానికి చెందిన దండిగి రాము సతీమణి దండిగి అనురాధ కూచిపూడి నృత్య ప్రదర్శనలో తన ప్రతిభను చాటుతూ ప్రథమ బహుమతి సాధించారు. కాశీలోని విశ్వేశ్వరుని సన్నిధిలో కాశి విశ్వేశ్వరునికి నిత్యంజలి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక కూచిపూడి నృత్య ప్రదర్శనలో ఆమె పాల్గొన్నారు. తన సొంత సంస్థ అయిన శ్రీ సాయిశ్వర్ ఆర్ట్స్ అకాడమీ తరఫున ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనురాధ అద్భుతమైన నృత్య ప్రదర్శనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పలువురు శాస్త్రీయ నృత్య కళాకారిణులు ఈ కార్యక్రమానికి హాజరై తమ కళా ప్రతిభను ప్రదర్శించారు. వారితో పోటీపడి అనురాధ ప్రథమ బహుమతి సాధించడం విశేషంగా నిలిచింది.



కూచిపూడి నృత్యంపై ఆమెకున్న ఆసక్తి, సాధన, అంకితభావం ఈ విజయానికి కారణమని పలువురు అభిప్రాయపడ్డారు. ధన్వాడ గ్రామానికి చెందిన మహిళ జాతీయ స్థాయి వేదికపై తన ప్రతిభను చాటుతూ ప్రథమ బహుమతి సాధించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అనురాధను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

మైనారిటీలకు సబ్సిడీపై

టైలరింగ్ మిషన్ల పంపిణీ

పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి

95 న్యూస్ పరిగి



పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మైనారిటీలకు సబ్సిడీపై టైలరింగ్ మిషన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు.ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు,స్థానిక నాయకులతో కలిసి పరిగి పట్టణానికి చెందిన 27 మందికి,పరిగి మండలానికి చెందిన 94 మంది మైనారిటీ లబ్ధిదారులకు సబ్సిడీపై టైలరింగ్ మిషన్లను పంపిణీ చేశారు.మొత్తం 121 మంది లబ్ధిదారులకు టైలరింగ్ మిషన్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ పార్థసారథి పంతులు,మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్,వైస్ చైర్మన్ హనుమంతు కమల్, మున్సిపల్ కమిషనర్ కే. మల్లేష్,పరిగి తహసిల్దార్ వెంకటేశ్వరి,పరిగి ఎంపీడీవో, పట్టణ అధ్యక్షులు జి. రామకృష్ణారెడ్డి,మండల అధ్యక్షులు వెంకట రాములు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయూబ్, కౌన్సిలర్లు ఆరిఫ్ పటేల్, యూసుఫ్,ఎజాస్, బాదం అఖిల శ్రీనివాస్, అక్కమ్మ బాలరాజ్ ,లక్ష్మి చంద్రయ్య, కోఆప్షన్ సభ్యులు కమల ఆనంద్,అక్బర్ హుస్సేన్, ఆనం.ఆంజనేయులు, పిఏసిఎస్ డైరెక్టర్లు వెంకటేష్,నాగవర్ధన్, హరిచంద్ర నాయక్,జాఫర్ పల్లి సర్పంచ్ మహేష్ కుమార్, వెంకట్ రామ్ రెడ్డి, గండు వెంకటేష్,తౌరియా నాయక్,గడిసింగాపూర్ సర్పంచ్ అలవేలు నరసింహులు, గొల్ల మల్లేష్,రాధాకృష్ణారెడ్డి, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు ,మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.



గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం

స్వర్ణోత్సవాలకు అంబర్‌పేట్ శాసనసభ్యులు

కాలేరు వెంకటేష్ గారికి ఆహ్వానం



సికింద్రాబాద్ నవంబర్ 17 (95 న్యూస్)
గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డిసెంబర్ 6 ఆదివారం రోజున మహారాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్ చే నెంబర్ చౌరస్తా అంబర్‌పేట్. నందు నిర్వహించనున్న సర్వోత్సవాలకు అంబర్‌పేట్ శాసనసభ్యులు కాలేరు వెంకటేష్ గారికీ ఆహ్వాన పత్రికను అందచేసి వేడుకలకు హాజరుకావాలని ఆహ్వానించిన గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు కత్తుల సుదర్శన్ రావు, ఉపాధ్యక్షులు శంకర్ గారి నర్సింగరావు, కోశాధికారి ఎలగందుల అంజయ్య, ముషీరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు అతినగరం సుదేష్ సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మంద జగన్ ఎయిర్టెల్ రాజు సికింద్రాబాద్ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు మంద మురళిపాల్గొన్నారు.

కడ్తాల్ తహసీల్దార్ కార్యాలయంలో పైరవీకారుల హవా

- సామాన్యులకు చుక్కలు.. పలుకుబడి ఉన్నవారికే ప్రాధాన్యతా?
- నేరుగా వెళ్తే పనులు జరగవా? మధ్యవర్తుల ప్రమేయంపై ప్రజల్లో అనుమానాలు!లి
- తహసీల్దార్ జయశ్రీ తీరు తో కాంగ్రెస్ (అధికార)పార్టీ కి చెడ్డ పేరు



కడ్తాల్ తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సేవల కోసం వచ్చే సామాన్య ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయానికి నేరుగా వెళ్లే ప్రజలకు పనులు సకాలంలో పూర్తికావడం లేదని, మధ్యవర్తులు లేదా పైరవీకారుల ద్వారా ప్రయత్నిస్తేనే పనులు ముందుకు సాగుతున్నాయనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.

భూ రికార్డుల సవరణలు, పట్టాదారు పాస్ పుస్తకాలు, భూభారతి సేవలు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తదితర రెవెన్యూ సంబంధిత పనుల కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలు అధికారుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉందని పలువురు వాపోతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన అధికారులు, పారదర్శకంగా సేవలు అందించాల్సిన బాధ్యత కలిగి ఉన్నప్పటికీ, మధ్యవర్తుల ప్రమేయంపై వస్తున్న ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ ఆరోపణల్లో వాస్తవాలను సంబంధిత అధికారులు పరిశీలించి స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

నిబంధనల ప్రకారం సేవలు అందించా

ప్రభుత్వ సేవలు పొందేందుకు ప్రజలు ఎవరినీ ఆశ్రయించాల్సిన అవసరం లేకుండా, నిర్ణీత గడువులోగా దరఖాస్తులను పరిష్కరించాలి. దరఖాస్తుల స్థితి, పెండింగ్‌కు గల కారణాలు, సంబంధిత అధికారి వివరాలను ప్రజలకు తెలియజేయాలి.

జిల్లా ఉన్నతాధికారులు స్పందించా

కడ్తాల్ తహసీల్దార్ కార్యాలయంలో మధ్యవర్తుల ప్రమేయంపై వస్తున్న ఆరోపణలపై జిల్లా కలెక్టర్, ఆర్డీవో స్పందించి విచారణ చేపట్టాలని కడ్తాల్ మండలం ప్రజలు కోరుతున్నారు. సామాన్యులకు ఇబ్బందులు లేకుండా పారదర్శకమైన పాలన అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

మైనంపల్లి సహకారంతో నేరేడ్మెట్‌లో అభివృద్ధి పనులు

- రూ.1.47 కోట్లతో మూడు కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణం ప్రారంభం..
- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారంతో అభివృద్ధి పనులకు శ్రీకారం



మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారంతో నేరేడ్మెట్ డివిజన్‌లో అభివృద్ధి పనులు వేగవంతమవుతున్నాయని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. జీకే కాలనీలో రూ.17 లక్షలు, వివేకానందపురంలో రూ.95 లక్షలు, మాతృశ్రీపురంలో రూ.35 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను మాజీ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఎస్.ఆర్. ప్రసాద్, ఇందిరా తదితరులు ప్రారంభించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మైనంపల్లి సుమారు రూ.180 కోట్ల నిధులతో డివిజన్‌లో అనేక అభివృద్ధి పనులు చేపట్టారని గుర్తుచేశారు. గత మూడేళ్లుగా నిలిచిపోయిన పనులు ప్రస్తుతం ఆయన సహకారంతో మళ్లీ ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులతో చేపడుతున్న పనులను తమ ఘనతగా ప్రచారం చేసుకోవడం సరికాదని ప్రస్తుత ఎమ్మెల్యే తీరుపై విమర్శలు చేశారు. గతంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన ఆధారాలను చూపించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు రాఘవన్, కపిలేశ్వర్, పి. ఆశ, శంకర్రావు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చేయూత పెన్షన్లతో 2,500 మందికి ఆర్థిక భరోసా

- కీసర సర్కిల్ పరిధిలో నూతన పెన్షన్ల మంజూరు.. లబ్ధిదారులకు ఉత్తర్వుల పంపిణీ





అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు. ఈ క్రమంలో కీసర సర్కిల్ పరిధిలో 2,500 మందికి నూతనంగా చేయూత పెన్షన్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించిన మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమం దమ్మాయిగూడలోని సాయి భవాని ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారి చేతుల మీదుగా లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు ఉత్తర్వులను అందజేశారు.

నూతనంగా పెన్షన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులకు ఆర్థికంగా కొంత ఊరట లభించనుంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు చేరువ కావడం పట్ల కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహులు యాదవ్, చంద్రపురి కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, స్థానిక నాయకులు కారింగుల శంకర్ గౌడ్, గొడుగు వేణు, రజిత గోపాల్, మాట్ల శ్రీనివాస్, బూడిద వెంకటేష్, చిట్టి బాబు, కారింగుల రాజు గౌడ్, మంజుల, సుగుణ, కాలేశా, రేసు లక్ష్మి, సరిత, భాస్కర్, రాహుల్ కదం, బబ్లూ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అఖిలభారత యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక



చింతలపాలెం మండలంలో అఖిల భారత యాదవ సంఘం నూతన కమిటీని నిర్ణయించడం జరిగినది హుజూర్‌నగర్ నియోజకవర్గ వార్డ్ కౌన్సిలర్ జక్కుల మల్లయ్య గారు పాల్గొన్నారు అధ్యక్షులుగా కుంటి గొర్ల లింగయ్య ప్రధాన కార్యదర్శిగా బడుగుల శ్రీనివాస్ ట్రెజరర్ దాసరి లింగారావులకు నియోజకవర్గ అధ్యక్షులుగా జక్కుల పుల్లయ్యయాదవ్ నియామక పత్రాలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమానికి మండలంలోని 16 గ్రామాల నుండి 100 మంది యాదవ ముఖ్యులు హాజరు కావడం జరిగింది ఇందులో పోలేడి శ్రీనివాస్ మల్కాపురం గ్రామ సర్పంచ్ చింత్రాల ఆంజనేయులు చీరశ్రీనివాస్ హుజూర్‌నగర్ నుండి జక్కుల షంబే గారు జాల గురవయ్య జక్కుల జయరాం పండగ కొరివీరయ్య జక్కుల రమేష్ గారు పాశం వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు

భూ పరిపాలనకు సంబంధించిన పెండింగ్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి,

- రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేష్ కుమార్,



రాష్ట్రంలోని భూ పరిపాలనకు సంబంధించిన పెండింగ్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేష్ కుమార్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో భూ పరిపాలనకు సంబంధించిన వివిధ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేష్ కుమార్, మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విజిలెన్స్ కేసులు, భూదాన్ భూములకు సంబంధించిన నివేదికలు, భూముల రీసర్వే పురోగతి, హైకోర్టు కేసులు, భూ భారతి పెండింగ్ దరఖాస్తులు (పాతవి, కొత్తవి), భూసేకరణ, జి.ఓ. నెం.59, 76, 118, యూ ఎల్ సి భూముల క్రమబద్ధీకరణకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులపై జిల్లాల వారీగా సమీక్ష నిర్వహించి ప్రతి అంశానికి సంబంధించిన తాజా వివరాలు, పెండింగ్ కేసుల స్థితిగతులు, పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. యు ఎల్ సి భూములు, జి.ఓ. 59, 76, 118 క్రింద పెండింగ్‌లో ఉన్న క్రమబద్ధీకరణ దరఖాస్తుల స్థితిగతులను సమీక్షించి సంబంధిత దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని తెలిపారు. భూ భారతి కార్యక్రమంలో భాగంగా పాత, కొత్త పెండింగ్ దరఖాస్తులకు సంబంధించి క్షేత్రస్థాయిలో విచారణ చేసి, రికార్డులను అనుసరించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని తెలిపారు. విజిలెన్స్, ఇంటెలిజెన్స్ విభాగాలకు సంబంధించిన కేసుల పురోగతి వేగవంతం చేయాలని, భూ పరిపాలనకు సంబంధించిన పెండింగ్ అంశాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, రికార్డులను సక్రమంగా నిర్వహించి, నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు.

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు మాట్లాడుతూ భూభారతి పెండింగ్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా అధికారుల సమన్వయంతో పరిష్కరించడం జరుగుతుందని, జి.ఓ. నం. 59, 76, 118 క్రింద ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణపై ప్రభుత్వం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, కేసుల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ, సంబంధిత రికార్డులు, నివేదికలను ఎప్పటికప్పుడు నవీకరించడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మోతీరాం, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్‌పాండే, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎ.డి. శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలు ఎక్కడ...ప్రజలకు సమాధానం చెప్పాలి : పగడాల సతీష్‌రెడ్డి.



ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ పినపాక మండల అధ్యక్షుడు పగడాల సతీష్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం ఏదూళ్లబయ్యారం క్రాస్‌రోడ్డులోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.అధికారం చేపట్టి మూడేళ్లు గడుస్తున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నేటికీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదని రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, నిరుద్యోగులకు అమలు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు వాటిని విస్మరించిందని విమర్శించారు. హామీల అమలుపై స్పష్టత ఇవ్వకుండా ముఖ్యమంత్రి, మంత్రులు మాటలతో కాలయాపన చేస్తున్నారని, ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో ప్రజలే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన నిలబడి హామీల అమలు జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దాట్ల వాసుబాబు, గుమ్మడి గాంధీ, పోలిశెట్టి సత్తిబాబు, బత్తుల వెంకటరెడ్డి, బెడద సురేందర్, బుల్లిబాబు, ముక్కు నాసర్‌రెడ్డి, బూర రమేష్, చింతపాటి సత్యం, గుదిగొండ రామకృష్ణ, షేక్ జాంఘీర్, మునిగెల సంతోష్, కాళ్ల చంటి, శివ, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

వెంకట్రావుపేట అభివృద్ధికి 60 లక్షలు మంజూరు : ఎమ్మెల్యే పాయం.

- సీసీ రోడ్లు, పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన.





పినపాక మండలం, వెంకట్రావుపేట గ్రామంలో గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి మరో ముందడుగు పడింది. సుమారు రూ.60 లక్షల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు మంగళవారం శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా సీసీ రోడ్ల నిర్మాణ పనులతో పాటు నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ముందుగా గ్రామంలోని సమ్మక్క, సారలమ్మ అమ్మవార్లను ఎమ్మెల్యే దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన హ్యాండ్ బోర్‌ను ప్రారంభించి విద్యార్థులకు, స్థానిక ప్రజలకు తాగునీటి సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. గ్రామాల్లో మెరుగైన రహదారులు, తాగునీటి సౌకర్యాలు, ఇతర మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్రామపంచాయతీలకు సొంత భవనాలు నిర్మించడం ద్వారా గ్రామ పరిపాలనను మరింత బలోపేతం చేయనున్నట్లు పేర్కొన్నారు.గ్రామాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని, ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రారంభించిన పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, తహసీల్దార్, హౌసింగ్ ఏఈ, సంబంధిత అధికారులు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పేరం వెంకటేశ్వర్లు, బూర్గంపాడు మార్కెట్ కమిటీ చైర్మన్ తొలేం కళ్యాణి, డైరెక్టర్లు, ఆత్మా కమిటీ సభ్యులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

భారత్ సమ్మిట్ వేదికగా దేశ గౌరవానికి భంగం.. రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి

- బీజేపీ మండల అధ్యక్షుడు: శ్రీకాంత్ యాదవ్



హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నవంబర్ 13, 14 తేదీల్లో నిర్వహించిన భారత్ సమ్మిట్ వేదికగా విదేశీ రాజకీయ ప్రతినిధి జియాకోమో ఫిలిబెక్ భారత అంతర్గత రాజకీయాలపై చేసిన వ్యాఖ్యలు దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను, దేశ ప్రతిష్టను కించపరిచేలా ఉన్నాయని బీజేపీ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని, దేశ భవిష్యత్తును నిర్ణయించే అధికారం భారత ప్రజలకే ఉందన్నారు. విదేశీ రాజకీయ ప్రతినిధులు భారత అంతర్గత రాజకీయ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు.కాన్ఫరెన్స్ వీసాపై భారత్‌కు వచ్చిన విదేశీ ప్రతినిధి ప్రధాని నరేంద్ర మోదీపై రాజకీయ నినాదాలు చేయడం, భారత ప్రజాస్వామ్యంపై వ్యాఖ్యలు చేయడంపై సంబంధిత అధికారులు విచారణ జరపాలని డిమాండ్ చేశారు. వీసా నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు.భారత్ సమ్మిట్ పేరుతో నిర్వహించిన కార్యక్రమం యాంటీ భారత్ సమ్మిట్‌గా మారిందని విమర్శించారు.విదేశీ ప్రతినిధి వ్యాఖ్యలు చేస్తున్న సమయంలో రాహుల్ గాంధీ నవ్వుతూ స్పందించడం కాంగ్రెస్ పార్టీ వైఖరిని తెలియ జేస్తోందన్నారు. దేశ ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయిలో దెబ్బతీసేలా వ్యవహరించడం తగదని హితవు పలికారు.ఈ వ్యవహారంపై రాహుల్ గాంధీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, విదేశీ ప్రతినిధి వ్యాఖ్యలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఇప్పటికే రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు నేతృత్వంలోని బృందం హైదరాబాద్‌లోని ఎఫ్ఆర్ఆర్ఓ, డీజీపీ సీవీ ఆనంద్‌కు ఫిర్యాదు చేసిందని తెలిపారు.భారత ప్రజాస్వామ్యం ఎవరి దయాదాక్షిణ్యాలపై ఆధారపడలేదని, దేశ గౌరవం విషయంలో బీజేపీ ఎప్పటికీ రాజీపడదని మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ స్పష్టం చేశారు.

లోకోస్ డ్యాష్‌బోర్డ్‌పై వివోఏలకు అవగాహన శిక్షణ.



స్వయం సహాయక సంఘాల వివరాల నమోదు, డిజిటల్ సేవల నిర్వహణలో వివోఏలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం పినపాక రైతు వేదికలో కరకగూడెం, పినపాక మండలాలకు చెందిన గ్రామ సంఘాల సహాయకులకు లోకోస్ డ్యాష్‌బోర్డ్‌పై శిక్షణ ఇచ్చినట్లు ఐకేపీ ఏపీఎం విజయ తెలిపారు.

ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాలు, వాటి సభ్యుల వివరాలను ఈ-కేవైసీ, ఎన్ఆర్ఎల్ఎం యాప్‌లో నమోదు చేయడం, డేటా ఎంట్రీ ప్రక్రియ, వివరాల నవీకరణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాల అమలులో డిజిటల్ సమాచార నమోదు ప్రాధాన్యతను వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌లుగా ఏపీఎం రామ్‌కుమార్, సీసీ రమేష్‌తో పాటు చుంచుపల్లి, పాల్వంచ మండల సమాఖ్య అకౌంటెంట్లు వ్యవహరించారు. కార్యక్రమంలో పినపాక, కరకగూడెం మండలాలకు చెందిన వివోఏలు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

మాదిగ విద్యార్థుల అభ్యున్నతికి వర్గీకరణను సద్వినియోగం చేసుకోవాలి

•ఎమ్మార్పీఎస్ జిల్లా కో-ఇన్‌చార్జి తడుగుల విజయ్ మాదిగ



సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ ఫలాలను ప్రతి మాదిగ విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా ఎమ్మార్పీఎస్ కో-ఇన్‌చార్జి తడుగుల విజయ్ మాదిగ పిలుపునిచ్చారు. విద్య ద్వారానే సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి విద్యార్థి చదువుతో పాటు పోటీ పరీక్షల్లోనూ ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షిం ఎల్కతుర్తి మండల కేంద్రంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) మండల అధ్యక్షుడు గొల్లమందల చరణ్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి తడుగుల విజయ్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సాగిన సుదీర్ఘ పోరాటం ఫలితంగా సాధించుకున్న హక్కులు, అవకాశాలను ప్రతి మాదిగ విద్యార్థి అందిపుచ్చుకోవాలని సూచించారు. వర్గీకరణ ఫలాలు కేవలం రిజర్వేషన్లకే పరిమితం కాకుండా విద్య, ఉద్యోగ రంగాల్లో మాదిగ విద్యార్థుల అభ్యున్నతికి మార్గం చూపాలని అన్నారు.అందుకు ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగాలు, ఉన్నత విద్య, వివిధ పోటీ పరీక్షల్లో రాణించేలా లక్ష్యాలను నిర్దేశించుకోవాలని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని మాదిగ విద్యార్థులకు విద్య పట్ల అవగాహన కల్పించి, వారిని ఉన్నత చదువుల వైపు ప్రోత్సహించడంలో ఎంఎస్ఎఫ్ నాయకులు కీలక పాత్ర పోషించాలని కోరారు. ప్రతి గ్రామంలో విద్యార్థులను సంఘటితం చేస్తూ నూతన ఎంఎస్ఎఫ్ కమిటీలను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఎస్ఎఫ్‌ను క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు.గ్రామ స్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలను దాటి జాతీయ స్థాయి వరకు పటిష్టమైన కమిటీ నిర్మాణం చేపట్టాలని సూచించారు.విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, వారికి విద్యా, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పిస్తూ ఎంఎస్ఎఫ్‌ను బలమైన విద్యార్థి ఉద్యమ శక్తిగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.ఈ నెల 26వ తేదీన హనుమకొండ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ఎంఎస్ఎఫ్ నూతన జిల్లా కమిటీ ఏర్పాటు కార్యక్రమానికి ఎల్కతుర్తి మండలంలోని విద్యార్థులు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తడుగుల విజయ్ మాదిగ కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అడ్డూరి అనిల్ మాదిగ, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు కొయ్యడ రాజేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి చిలుమల వినోద్ మాదిగ, మండల సీనియర్ నాయకులు అడ్డూరి నవీన్ మాదిగ, బొంకూరి వంశీ మాదిగ, ఇంద్రనగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు నమీండ్ల ప్రవీణ్ మాదిగ, గోపాల్‌పూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు నమీండ్ల నరేష్ మాదిగ, కొత్తులనడుమ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్రోళ్ల అనిల్ మాదిగ, చింతలపల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు శనిగరం వంశీ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు అల్లకొండ బాలస్వామి మాదిగ, అడ్డూరి సుధాకర్ మాదిగ, దామెర ఎమ్మార్పీఎస్ నాయకుడు కృష్ణంరాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిఐ చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి:- డా. కొర్ర కిషన్ నాయక్



నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని నగర దుబ్బ తండా కు చెందిన ఆర్టిఐ యాక్టివిస్ట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు డా.కొర్ర కిషన్ నాయక్ ఇటీవల నల్లగొండ జిల్లా ఆర్టిఐ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా మంగళవారం దేవరకొండ పట్టణంలోని స్థానిక ఐబీ వసతి గృహంలో సమాచార హక్కు ప్రచార్ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరేష్,జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతావత్ రమేష్ నాయక్,డిండి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇస్లావత్ రమేష్ నాయక్ కలిసి కొర్ర కిషన్ నాయక్ ను ఘనంగా సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కొర్ర కిషన్ నాయక్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం--2005 పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కోరారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించేందుకు రూపొందించిన కీలకమైన చట్టమని గుర్తు చేశారు. ప్రభుత్వ కార్యాలయాల నుంచి ప్రజలకు అవసరమైన సమాచారాన్ని చట్టబద్ధంగా పొందేందుకు ఈ చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్ట నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను కోరారు.ఆర్టీఐ చట్టంలోని సెక్షన్ 4(1)(బి) ప్రకారం ప్రభుత్వ శాఖలు,కార్యాలయాలకు సంబంధించిన ప్రజా ప్రయోజన సమాచారాన్ని స్వచ్ఛందంగా వెల్లడించాలని,సంబంధిత సమాచారాన్ని నోటీసు బోర్డులు,అధికారిక వెబ్‌సైట్ల ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు.దీనివల్ల ప్రజలు చిన్నచిన్న సమాచార అవసరాల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి తగ్గుతుందని వివరించారు.

సమాచార హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రభుత్వ పాలనలో పారదర్శకత పెరగడంతో పాటు అవినీతిని అరికట్టేందుకు,ప్రజలకు ప్రభుత్వంపై విశ్వాసం పెంపొందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అధికారులు చట్టంలోని నిబంధనలను బాధ్యతాయుతంగా పాటిస్తూ ప్రజలకు సకాలంలో సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి.. నిరుపేద కుటుంబంలో తీరని విషాదం

•కొడుకును కోల్పోయి కన్నీరుమున్నీరవుతున్న తల్లి





హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామానికి చెందిన పానుగంటి వినయ్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో నిరుపేద కుటుంబంలో తీరని విషాదం నెలకొంది. కుటుంబానికి అండగా ఉంటాడనుకున్న ఒక్కగానొక్క కొడుకు అకాల మరణంతో తల్లి గుండెలవిసేలా రోదిస్తోంది.ఈ ఘటన అనంతసాగర్‌లోని ఎస్సార్ కళాశాల సమీపంలో చోటుచేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. దండేపల్లి గ్రామానికి చెందిన వినయ్ రెడ్డి కొంతకాలంగా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఓ పెట్రోల్ బంకులో పనిచేస్తున్నాడు.సోమవారం విధులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరిగి వస్తుండగా అనంతసాగర్‌లోని ఎస్సార్ కళాశాల సమీపంలో ఎదురుగా వచ్చిన లారీ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వినయ్ రెడ్డి పక్కనే ఉన్న కారుపై పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.

కష్టాల మధ్య పెంచిన కొడుకు దూరమయ్యాడు..

వినయ్ రెడ్డి కుటుంబ పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది.అతని తండ్రి గతంలో కరోనా సమయంలో మృతి చెందగా, తల్లి పానుగంటి అనురాధ కూలి పనులు చేసుకుంటూ ఎన్నో కష్టాలు పడి కొడుకును పెంచి పెద్ద చేసింది. కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా వినయ్ రెడ్డి పెట్రోల్ బంకులో పనిచేస్తూ తల్లికి చేదోడువాదోడుగా ఉంటున్నాడు. అలాంటి కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడటంతో ఆ తల్లికి తీరని శోకం మిగిలింది.ఒక్కగానొక్క కొడుకును కోల్పోయిన అనురాధ రోదనలు గ్రామస్తులను కలచివేశాయి. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న యువకుడు అకాల మరణం చెందడంతో దండేపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తల్లి కన్నీరుమున్నీరుగా విలపిస్తుండటంతో గ్రామస్తులు సైతం కన్నీటి పర్యంతమయ్యారు.

జోరుగా పీడీఎస్ బియ్యం అక్రమ తరలింపు..?

•స్థానికులు సమాచారం ఇచ్చినా స్పందించని అధికారులు..?

•ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందన కరువు..!

•వ్యవహారాన్ని "మామూలు"గా తీసుకుంటున్నారా..?



జగిత్యాల పట్టణ పరిధిలోని ఇస్లాంపుర, గాంధీనగర్ ప్రాంతాల్లో పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (పీడీఎస్) బియ్యం అక్రమ నిల్వలు, లోడింగ్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. పేదలకు ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం అక్రమ మార్గాల్లో తరలిపోతున్నట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బియ్యం లోడింగ్ జరుగుతున్న విషయాన్ని సంబంధిత అధికారులకు స్థానికులు పలుమార్లు ఫోన్ ద్వారా తెలియజేసినప్పటికీ, అధికారులు స్పందించడం లేదని వారు ఆరోపిస్తున్నారు. ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఫోన్ లిఫ్ట్ చేయకపోవడానికి కారణమేంటి? సమాచారం అందించినప్పటికీ క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టకపోవడం " మామూలు "గా వదిలేశారాప్రజలు అని ప్రశ్నిస్తున్నారు.

ఈ అక్రమ దందా వెనుక ఉన్నది ఎవరు..?

పీడీఎస్ బియ్యం అక్రమ వ్యాపారానికి కొందరి అండదండలు ఉన్నాయనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి..అయితే ఈ ఆరోపణల్లో వాస్తవాలేమిటో అధికారులు సమగ్ర విచారణ చేపట్టి వెల్లడించాల్సిన ఉంది. ప్రభుత్వ పేదల కొరకు చేపట్టిన ఉచిత బియ్యం పంపిణీ పక్కదారి పట్టడానికి గల కారణాలు ఏమిటి.

పక్కదారి పట్టకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై లేదా...?

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం పక్కదారి పట్టకుండా చూసుకోవలసిన బాధ్యత ఉన్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఎందుకు వ్యవహరిస్తున్నారు అసలు దీని వెనుక ఉన్నది ఎవరు? సమాచారం అందించిన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు..

ఇస్లాంపుర, గాంధీనగర్ ప్రాంతాల్లో పీడీఎస్ బియ్యం లోడింగ్ జరుగుతున్నట్లు వచ్చిన సమాచారంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?

స్థానికులు ఫోన్ చేసినా సంబంధిత అధికారులు స్పందించకపోవడానికి కారణమేంటి?

అక్రమ నిల్వలు, తరలింపులపై ఇప్పటివరకు ఎన్ని తనిఖీలు నిర్వహించారు?

ఈ వ్యవహారంలో ఎవరైనా పెద్ద తల ఉందా.. అనే కోణంలో విచారణ చేపడతారా?

పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా కాపాడలేరా.

జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలి..!

జిల్లా కలెక్టర్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించి ఇస్లాంపుర, గాంధీనగర్ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. అక్రమ బియ్యం నిల్వలు, రవాణా జరుగుతున్నట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

పేదల కడుపు నింపాల్సిన రేషన్ బియ్యం అక్రమ వ్యాపారానికి బలికాకుండా అధికారులు ఇప్పటికైనా మేల్కొని చర్యలు తీసుకుంటారా? లేక ఫిర్యాదులు వచ్చినా పట్టించుకోని పరిస్థితి కొనసాగుతుందా? అనేది వేచి చూడాలి.

ఆదివాసి యువకుడు తెల్లం శరత్ ను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి .

అక్రమ నిర్మాణ లాడ్జిలను కూల్చివేయాలి .

ఆదివాసి కొండరెడ్ల సంఘం వ్యవస్తాపక గౌరవ అధ్యక్షులు ముర్ల రమేష్ డిమండ్ .



దివ్య క్షేత్రం భద్రాచలం లో హత్య ఉదంతం చాల బాదాకరం . నిన్న రాత్రి రామాలయం ప్రాంతంలో రూమ్ కోసం లాడ్జి కి వెళ్లిన ఆదివాసి యూవకుడు(తెల్లం శరత్)ని కులం పేరుతొ దూషించి , విచక్షణారహితంగా లాడ్జి యజమాని , సిబ్బంది హత్యచేయడం చాలాబాధాకరం . ప్రశాంతంగా ఉండే భద్రాచలంలో ఈ మధ్యకాలంలో ఇలంటి సంఘటనలు జరగటం భద్రాచలం ఉనికికే ప్రమాదం ఏర్పడు తు0దని,ఆదివాసి చట్టాలకు వ్యతిరేకంగా , నిబందనలు పాటించకుండా విచ్చలవిడిగా నిర్మించిన , నిర్మిస్తున్న లాడ్జిలను కూల్చివేయాలి . ఇంటువంటి సంఘటనలు జరగకుండ అధికారులు చర్యలు తీసుకొవాలి . బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఆదివాసి కొండరెడ్ల సంఘం వారికి అండగ ఉంటుంది . ఆదివాసి కొండరెడ్ల సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు ముర్ల.రమేష్ పేర్కొన్నారు. శ్రీరాముని దివ్య క్షేత్రంలో భవిష్యత్ లో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ అధికారులు నేరస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

మండల విద్యార్థికి రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక.



క్రీడల్లో జానంపేట విద్యార్థి సత్తా చాటాడు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 16న భద్రాచలం క్రీడా మైదానంలో నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా అండర్-17 బాలుర వాలీబాల్ ఎంపిక పోటీల్లో పినపాక మండలం, జానంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి పూనెం జోసెఫ్ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కొమరం నాగయ్య, ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయురాలు రాములమ్మ, ఉపాధ్యాయ బృందం, సి ఆర్ బి ముకేష్, గ్రామస్తులు జోసెఫ్‌ను అభినందించారు. రాష్ట్ర స్థాయిలోనూ రాణించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

నెల్లికుదురు మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం

బోల్తాపడిన కారు.. ఆరుగురికి తీవ్ర గాయాలు

ఇద్దరి పరిస్థితి విషమం.. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన స్థానికులు

మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలోని మునిగలవీడు గ్రామ స్టేజీ సమీపంలో మంగళవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రయాణికులతో వెళ్తున్న కారు అదుపుతప్పి బోల్తా పడటంతో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురికి గాయాలయ్యాయి. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

వివరాల్లోకి వెళితే.. భద్రాచలం నుంచి కోర్టు పనుల నిమిత్తం వరంగల్‌కు ఆరుగురు





కారులో బయలుదేరారు. ఈ క్రమంలో నెల్లికుదురు మండలం మునిగలవీడు గ్రామ స్టేజీ సమీపంలోకి చేరుకోగానే కారు అకస్మాత్తుగా అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో కారులో ఉన్న ఆరుగురు గాయపడ్డారు.

ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని కారులో ఇరుక్కున్న బాధితులను బయటకు తీశారు. అనంతరం క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు మెరుగైన చికిత్స అందిస్తున్నట్లు తెలిసింది.

ఈ ప్రమాదంతో ఆ ప్రాంతంలో కొద్దిసేపు కలకలం నెలకొంది. అయితే కారు బోల్తా పడటానికి గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది.

చెన్నూర్ నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి కృషి ,

•చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధికి 800 కోట్లతో వివిధ పనులు

•రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

చెన్నూర్ నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో గల బాలాజీ గార్డెన్స్‌లో కోటపల్లి, చెన్నూర్ మండలాలు, చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా మంజూరైన ఆసరా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, చైర్ పర్సన్ పెద్దింటి పద్మ, చెన్నూర్, కోటపల్లి మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు అజ్మత్ అలీ, నాగేశ్వర రెడ్డి, చెన్నూర్ డి.టి. సనత్, అధికారులతో కలిసి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేకానంద, మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని, కొత్త పింఛన్ల మంజూరు ప్రక్రియ చేపట్టి, నేడు చెన్నూర్ అర్బన్ పరిధిలో 509 మంది, చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలో 257 మంది, కోటపల్లి మండల పరిధిలో 457 మంది కలిపి మొత్తం 1 వేయి 223 మంది లబ్ధిదారులకు చేయూత పింఛన్లు మంజూరు చేసి, పేదలకు పింఛన్ల ద్వారా ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని, ఇండ్ల నిర్మాణంలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కోటపల్లి మండలంలో పలువురు లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం చేపట్టలేని పరిస్థితి ఉందని, నిజమైన నిరుపేదలకు ఇండ్ల నిర్మాణంలో సహకారం అందించేలా అధికారులు, కాంట్రాక్టర్ల సహకారంతో ఇండ్ల నిర్మాణం చేపట్టాలని తెలిపారు. నియోజకవర్గంలోని మధునపు పోశమ్మ ఆలయానికి వివిధ గ్రామాల నుంచి భక్తులు, కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో వస్తుంటారని, వారి సౌకర్యార్థం ఆలయ పరిసరాలలో 2 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. మహిళలు, భక్తుల కోసం మరుగుదొడ్లు, మూత్రశాలలు, వంట చేసుకునేందుకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని, 3, 4 నెలలలో పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూర్ లోని శివాలయ అభివృద్ధికి 17 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని, సంబంధిత పనులు త్వరలో వేగవంతం కానున్నాయని తెలిపారు. కొండపోశమ్మ ఆలయం, శివాలయం, జైపూర్ క్రాకడైల్ పార్క్ ప్రాంతాలను అనుసంధానం చేస్తూ చెన్నూర్ ను మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే లక్ష్యంతో పని చేస్తున్నామని తెలిపారు.

నియోజకవర్గంలోని గ్రామాలు, పట్టణాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. గోదావరి పుష్కరాల అభివృద్ధికి రూ.70 కోట్లు మంజూరయ్యాయని, హామ్ రోడ్లకు పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.83 కోట్లు, రోడ్లు భవనాల శాఖ ద్వారా రూ.63 కోట్లు మంజూరయ్యాయని వివరించారు. చెన్నూర్ పట్టణంలో అమృత్ పథకం క్రింద ఇంటింటికీ త్రాగునీటి సరఫరా పనులకు 30 కోట్ల రూపాయలు, క్యాతనపల్లిలో 40 కోట్ల రూపాయలు, మందమర్రిలో 30 కోట్ల రూపాయలతో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. జోడువాగు రహదారి అభివృద్ధికి 100 కోట్ల రూపాయలతో కొత్త రహదారి మంజూరైందని, టెండర్ ప్రక్రియ పూర్తయిన వెంటనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. గతంలో ప్రమాదాలకు కారణమవుతున్న రహదారిపై మరమ్మతుల కోసం 2 కోట్ల రూపాయలు కేటాయించి పనులు చేపట్టామని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో రహదారి విస్తరణకు వ్యాపారులు స్వచ్ఛందంగా సహకరించి స్థలాలు వదులుకోవడం అభినందనీయమని, వారి సహకారంతో చేపట్టిన రోడ్డు పనులను 2 నెలలలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కోటపల్లి నుంచి చెన్నూర్, మంచిర్యాల వైపు వెళ్లే ప్రజలకు సౌకర్యంగా 1.60 కోట్ల రూపాయలతో రహదారి పనులు పూర్తి చేశామని తెలిపారు. చెన్నూర్ ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, గతంలో కాకా వెంకటస్వామి, జి.వినోద్ కుమార్ ల కృషితో 850 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ ఏర్పాటైందని, ప్రస్తుతం అదనంగా 1 వేయి 250 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ పనులు ప్రారంభమయ్యాయని, వచ్చే ఏడాదిలో పూర్తి చేయాలని లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. రామకృష్ణాపూర్ ఓపెన్‌కాస్ట్ పరిధిలో కొత్త బొగ్గు గనిని మంజూరు చేయించామని, అటవీ అనుమతులు పూర్తయిన అనంతరం 6 నెలలలో గని ప్రారంభించే దిశగా చర్యలు తీసుకుంటామని, తద్వారా స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో శిక్షణ అందించేందుకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరు చేయించామని, అవసరమైన అదనపు ఒక ఎకరం స్థలాన్ని కేటాయిస్తే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలలో మౌలిక వసతుల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, చెన్నూర్ డిగ్రీ కళాశాలలో 2 కోట్ల రూపాయలతో, ఇంటర్మీడియట్ కళాశాలలో 1.40 కోట్ల రూపాయలతో మరమ్మతులు, అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ యూనిట్ 3 బదిలీలలో పని చేస్తుందని, గతంలో డయాలసిస్ కోసం మంచిర్యాలకు వెళ్లవలసి వచ్చేదని, ప్రస్తుతం స్థానికంగానే సేవలు అందుతున్నాయని తెలిపారు. కొత్త ఆసుపత్రిలో కార్డియాలజీ యూనిట్, అత్యవసర వైద్య విభాగం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని, 100 పడకల ఆసుపత్రిలో 20 మంది వైద్యులతో వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. సోమన్‌పల్లిలో సుమారు 200 కోట్ల రూపాయలతో 2 వేల 500 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి, క్రీడలు, ఇతర





నదుపాయాలతో సమీకృత పాఠశాలను నిర్మిస్తున్నామని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. చెన్నూర్ ప్రాంత ప్రజల రవాణా సౌకర్యం కోసం వచ్చే వారంలో చెన్నూరులో ఆర్ టి సి బస్ డిపో ఏర్పాటు చేయడం జరుగుతుంది, డిపో ద్వారా సుమారు 68 బస్సులు అందుబాటులోకి వస్తాయని, మారుమూల గ్రామాలకు కూడా బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. కాళేశ్వరం, దుగ్నేపల్లి, కర్రగుట్టపల్లి తదితర ప్రాంతాలకు ప్రజల అవసరాలకు అనుగుణంగా బస్సులు నడిపేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నియోజకవర్గంలో ప్రస్తుతం సుమారు 800 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ఒక్కో గ్రామానికి 20 లక్షల రూపాయల నుండి 30 లక్షల రూపాయల వరకు పనులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రాబోయే 2 సంవత్సరాలలో ప్రతి గ్రామానికి అదనంగా 20 లక్షల నుంచి 25 లక్షల రూపాయల వరకు అభివృద్ధి పనులు మంజూరు చేసేలా కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో సన్నబియ్యం పథకం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, విద్యార్థులకు అల్పాహార పథకం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. త్వరలో ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయల ప్రమాద బీమా కల్పించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారని, మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కూడా చేపట్టనున్నారని తెలిపారు..

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వానికి అందుబాటులో ఉన్న వివరాల ఆధారంగా చేయూత పింఛన్ల దరఖాస్తులు పునఃపరిశీలనకు వెళ్లాయని, ఆస్తులు, భూములు, విద్యుత్ వినియోగం తదితర వివరాలపై సందేహాలు ఉన్నవారిని క్షేత్రస్థాయిలో తిరిగి పరిశీలిస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా పింఛన్ అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సదరం ధ్రువపత్రాల కోసం ఎదురుచూస్తున్న దివ్యాంగుల కోసం నిరంతరం వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, 40 శాతం, అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న అర్హులకు నిబంధనల ప్రకారం పింఛన్ అందుతుందని తెలిపారు. ఎవరైనా అర్హులు శిబిరాలకు హాజరుకాకపోయినా, ధ్రువపత్రాల విషయంలో సమస్యలు ఎదుర్కొంటున్నా వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇండ్ల నిర్మాణంలో ప్రభుత్వం నిర్దేశించిన స్లాబ్ ఏరియా, ఇతర మార్గదర్శకాలను లబ్ధిదారులు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సెప్టెంబర్ 30 వరకు స్లాబ్ ఏరియా విషయంలో ఉన్న కొన్ని ఉల్లంఘనలకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని, తదుపరి నిర్మాణంలో నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని తెలిపారు. ఇండ్ల నిర్మాణ పురోగతిని జియో ట్యాగింగ్, ఫొటోల ద్వారా పర్యవేక్షిస్తున్నామని, ఉపగ్రహ చిత్రాల ఆధారంగా నిర్మాణ స్థితిని పరిశీలించే విధానం అమలులో ఉందని వివరించారు. ప్రభుత్వ నిధులు నిజమైన అర్హులకు చేరాలనే ఉద్దేశంతో పారదర్శకంగా పర్యవేక్షణ జరుగుతుందని, లబ్ధిదారులు అధికారుల సూచనలను పాటించాలని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల చేరికలు పెరిగాయని, మందమర్రి, భీమారం, జైపూర్, చెన్నూర్ మండలాలలో గణనీయమైన పురోగతి నమోదైందని తెలిపారు. విద్యార్థులకు సరిపడా గదులు, పడకలు, పరుపులు, ప్రత్యేక భోజనశాలలు ఏర్పాటు చేస్తున్నామని, మెరుగైన సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. కోటపల్లి మండలంలో వసతి సదుపాయాల మెరుగుదలకు 70 లక్షల రూపాయలు మంజూరు కాపాడి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. జిల్లాలో పాత భవనాలలో కొనసాగుతున్న ఎస్.సి. వసతి గృహాలను ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేస్తున్నామని, జైపూర్ మండలంలో సుమారు 2 కోట్ల రూపాయలతో నూతన ఎస్.సి. వసతి గృహ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కోటపల్లి మండలంలో సుమారు 80 లక్షల రూపాయలతో 6 గదులతో కూడిన నూతన వసతి గృహ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. మందమర్రిలోని వసతి గృహాన్ని సింగరేణి సంస్థ సహకారంతో మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు.

అనంతరం 78 మంది కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.

చెన్నూర్ పట్టణంలో 3 కోట్ల 30 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన లివెనుకబడిన తరగతుల బాలికల సంక్షేమ వసతి గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ

సుమారు 3.30 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ వసతి గృహంలో 120 మంది విద్యార్థినులకు వసతి కల్పించేలా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బి.సి.ల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని తెలిపారు పట్టణాలు, గ్రామాలలో సి.సి. రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, వర్షాకాలంలో మురుగునీటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ బి.సి., ఎస్.సి., ఎస్.టి. వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలలో మెరుగైన వసతులు కల్పించాలని, మారుమూల ప్రాంతాలలోని విద్యార్థులకు సైతం నాణ్యమైన విద్య, మెరుగైన వసతి అందించేందుకు డిఎంఎఫ్‌టి, సిఎస్ఆర్ నిధులను వినియోగిస్తామని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించి, మంచి ఉద్యోగ అవకాశాలు పొందేలా ప్రభుత్వం అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు. ముదిరాజ్ కమ్యూనిటీ భవనానికి 50 లక్షల రూపాయలు, మున్నూరు కాపు సంఘానికి 2 విడతలలో 30 లక్షల రూపాయలు, 20 లక్షల రూపాయలు, పద్మశాలి సంఘానికి 15 లక్షల రూపాయలు, విశ్వబ్రాహ్మణ సంఘానికి 30 లక్షల రూపాయలు, గౌడ సంఘానికి 30 లక్షల రూపాయలు, మైనారిటీలకు 50 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని, యాదవ సంఘ భవన నిర్మాణానికి 30 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ విద్యా రంగ అభివృద్ధిలో భాగంగా జైపూర్ మండలంలో సుమారు 1.90 కోట్ల రూపాయలతో నూతన ఎస్.సి. వసతి గృహం, కోటపల్లిలో శిథిలావస్థకు చేరిన ఎస్.సి. వసతి గృహం స్థానంలో సుమారు 85 నుండి రూ.90 లక్షల రూపాయల వ్యయంతో కొత్త భవనం నిర్మించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ ఆశ్రమ పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం, పాత గదుల మరమ్మతులు, భోజనశాల, మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్మాణం కోసం 1 కోటి రూపాయలకు పైగా ఖర్చు చేయడం జరిగిందని, భీమారం ఆశ్రమ పాఠశాలలో భోజనశాల మరమ్మతులు, నీటి నిల్వ సమస్య పరిష్కారానికి డ్రైనేజీ కాలువ నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థులకు మెరుగైన భోజనం, వసతి సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం డైట్ చార్జీలను 40 శాతం, కాస్మెటిక్ చార్జీలను 200 శాతం పెంచిందని తెలిపారు. కోటపల్లి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 40 లక్షల రూపాయలతో పనులు చేపట్టామని, అదనంగా మరో 60 లక్షల రూపాయలు వెచ్చించి మిగిలిన సదుపాయాలను మెరుగుపరచడం జరుగుతుందని తెలిపారు. ప్రైవేట్ భవనాల్లో కొనసాగుతున్న వసతి గృహాలు, పాఠశాలలలో ఉన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు, సాధ్యమైనంత త్వరగా ప్రభుత్వ భవనాలలోకి మార్చేందుకు ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థుల నమోదు శాతం గణనీయంగా పెరిగిందని, మందమర్రి, భీమారం, జైపూర్ మండలాలలో 10 శాతానికి పైగా నమోదు పెరుగుదల నమోదైందని, విద్యారంగంలో జిల్లాకు వచ్చిన ప్రశంసలు, అవార్డు ఇందుకు నిదర్శనమని తెలిపారు. 10వ తరగతి పరీక్షలలో ప్రస్తుతం 98 శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నామని, 100 శాతానికి చేర్చేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు తరగతి గదులు, ఉపాధ్యాయులు, మరుగుదొడ్లు, త్రాగునీరు, విద్యుత్ తదితర సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేస్తున్నాయని, మంచిర్యాల జిల్లాను విద్యారంగంలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా

అనుమతులు ఒకచోట... తవ్వకాలు మరోచోట... డంపింగ్ ఇంకోచోట....?

- సింగిరెడ్డిపల్లి పేరుతో అనుమతులు.. భూపతిరావుపేట పరిధిలో తవ్వకాలు....?

- భూపతిరావుపేటలో ఇసుక డంపింగ్.. సొసైటీల ముసుగులో తెరవెనుక వ్యాపారమా..?

- మైనింగ్, రెవెన్యూ శాఖల అనుమతులపై అనుమానాలు...?

గోదావరి ఇసుక సంపదపై అక్రమార్కుల కన్ను పడిందా? గిరిజన సొసైటీలకు ఉపాధి కల్పించాల్సిన ఇసుక ర్యాంపులు కొందరి వ్యాపార ప్రయోజనాలకు అడ్డాగా మారుతున్నాయా? పినపాక మండల పరిధిలోని సింగిరెడ్డిపల్లి ఇసుక ర్యాంపు వ్యవహారం ఇప్పుడు పలు అనుమానాలకు కేంద్రంగా మారింది. ఒక గ్రామపంచాయతీ పేరుతో అనుమతులు పొందుతూ, మరో రెవెన్యూ పరిధిలో తవ్వకాలు, ఇంకో ప్రాంతంలో ఇసుక నిల్వలు ఏర్పాటు చేస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. అనుమతులు ఒకచోట.. తవ్వకాలు మరోచోట.. డంపింగ్ ఇంకోచోట అన్నట్లుగా సాగుతున్న వ్యవహారంపై అధికార యంత్రాంగం స్పందించకపోవడంపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.

- అనుమతుల పరిధి ఎక్కడ.. ? తవ్వకాలు జరుగుతున్నదెక్కడ...?

సింగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఇసుక ర్యాంపు నిర్వహణకు మాత్రమే ప్రభుత్వ అనుమతులు జారీ అయినట్లు సమాచారం. అయితే వాస్తవంగా ఇసుక తవ్వకాలు జానంపేట రెవెన్యూ పరిధిలో జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనుమతులు జారీ చేసిన ప్రాంతం, తవ్వకాలు నిర్వహిస్తున్న ప్రాంతం వేర్వేరుగా ఉన్నాయనే ప్రచారం పలు ప్రశ్నలకు తావిస్తోంది. ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్న సరిహద్దులు ఏమిటి? తవ్వకాలకు అనుమతించిన సర్వే నంబర్లు ఏవి? జానంపేట పరిధిలో తవ్వకాలకు ప్రత్యేక అనుమతులు ఉన్నాయా? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

- భూపతిరావుపేటలో ఇసుక నిల్వలు.. తెరవెనుక వ్యవహారమేంటి..?

సింగిరెడ్డిపల్లి పేరుతో ర్యాంపునకు అనుమతులు పొందినప్పటికీ, ఇసుక నిల్వలు మాత్రం భూపతిరావుపేట వద్ద ఏర్పాటు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్కడి నుంచి జానంపేట మీదుగా ఇసుక వాహనాలు రాకపోకలు సాగిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. భూపతిరావుపేటలో ఇసుక డంపింగ్‌కు అనుమతులు ఉన్నాయా? నిల్వ చేస్తున్న భూమికి రెవెన్యూ శాఖ అనుమతి ఉందా? ర్యాంపు అనుమతుల్లో డంపింగ్ ప్రాంతాన్ని పొందుపరిచారా? అనే అంశాలు విచారణలో తేలాల్సి ఉంది. అనుమతుల పరిధిని దాటి ఇసుక నిల్వలు, రవాణా జరుగుతున్నాయా అన్నది అధికారులు నిగ్గు తేల్చాలి.

- గోదారమ్మ గర్భాన్ని గుల్ల చేస్తున్నారా...?

గోదావరి నది సహజ సంపదను కాపాడాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, ఇసుక తవ్వకాల వల్ల నదీ గర్భానికి నష్టం వాటిల్లుతోందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అనుమతించిన పరిమాణంలోనే ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయా? నిబంధనలకు మించి లోతుగా తవ్వుతున్నారా? యంత్రాల వినియోగం, పర్యావరణ మార్గదర్శకాలు పాటిస్తున్నారా? అనే అంశాలపై శాస్త్రీయ పరిశీలన జరగాలి. నదీ ప్రవాహం, భూగర్భ జలాలు, తీరప్రాంత గ్రామాలపై తవ్వకాల ప్రభావాన్ని కూడా అధికారులు అంచనా వేయాలి. ప్రకృతి సంపదను కాపాడాల్సిన యంత్రాంగం నిర్లక్ష్యం



వహిస్తే భవిష్యత్తులో తీవ్ర పర్యావరణ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

- సొసైటీల పేరు.. లబ్ధి పొందుతున్నదెవరు..?

గిరిజన, మత్స్యకార సొసైటీలకు ఇసుక ర్యాంపుల ద్వారా ఆర్థిక ప్రయోజనం కలగాల్సి ఉంది. కానీ వాస్తవంగా ఈ వ్యాపారంలో పెట్టుబడులు పెడుతున్నదెవరు? యంత్రాలు ఎవరివి? రవాణా, విక్రయాల నిర్వహణ ఎవరి చేతుల్లో ఉంది? సొసైటీ సభ్యులకు ఎంత ఆదాయం అందుతోంది? వ్యాపారం ద్వారా వచ్చే లాభాలు ఎవరికి చేరుతున్నాయి? అనే ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి. సొసైటీల ముసుగులో తెరవెనుక రాజకీయ, వ్యాపార ప్రయోజనాలు నడుస్తున్నాయనే ఆరోపణలపై కూడా అధికారులు నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలి. సొసైటీల రికార్డులు, ఆర్థిక లావాదేవీలు పరిశీలిస్తేనే వాస్తవాలు బయటపడే అవకాశం ఉంది.

- రవాణా పత్రాలు ఉన్నాయా? అధికారులు అనుమతించిన మార్గమేనా...?

భూపతిరావుపేట వద్ద నిల్వ చేసిన ఇసుకను జానంపేట మీదుగా తరలిస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో రవాణా వ్యవస్థపైనా అధికారులు దృష్టి సారించాలి. ఇసుక వాహనాలకు సరైన రవాణా పత్రాలు ఉన్నాయా? తరలిస్తున్న పరిమాణం ప్రభుత్వ రికార్డులకు అనుగుణంగా ఉందా? వాహనాలకు



నిర్దేశించిన మార్గంలోనే రాకపోకలు సాగిస్తున్నారా? డంపింగ్ ప్రాంతానికి అవసరమైన అనుమతులు పొందారా? అనే అంశాలను తనిఖీ చేయాల్సిన అవసరం ఉంది.

- అధికారుల మౌనం వెనుక కారణమేంటి....?

ఒక పంచాయతీ పేరుతో అనుమతులు పొంది మరో రెవెన్యూ పరిధిలో తవ్వకాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నా మైనింగ్, రెవెన్యూ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టకపోవడంపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ అనుమతుల పరిధి, వాస్తవ తవ్వకాల ప్రాంతం, తవ్విన ఇసుక పరిమాణం, డంపింగ్ స్థలం, రవాణా పత్రాల వివరాలను బహిర్గతం చేయాలని కోరుతున్నారు.

- సంయుక్త విచారణ చేపట్టాలి.. అక్రమాలుంటే చర్యలు తీసుకోవాలి..?

సింగిరెడ్డిపల్లి ఇసుక ర్యాంపునకు జారీ చేసిన అనుమతులు, జానంపేట రెవెన్యూ పరిధిలో జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న తవ్వకాలు, భూపతిరావుపేటలో ఇసుక నిల్వలు, రవాణా మార్గాలు, సొసైటీల ఆర్థిక లావాదేవీలపై మైనింగ్, రెవెన్యూ శాఖల అధికారులు సంయుక్తంగా విచారణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అవసరమైతే సర్వే, జీపీఎస్ ఆధారిత క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి అనుమతుల పరిధిని, వాస్తవ తవ్వకాల ప్రాంతాన్ని నిర్ధారించాలని కోరుతున్నారు.గోదావరి ఇసుక సంపద ఎవరి వ్యక్తిగత ఆస్తి కాదు.. అది ప్రజల సహజ వనరు. గిరిజన సొసైటీల అభివృద్ధి పేరుతో ఇతరుల వ్యాపార ప్రయోజనాలు నెరవేరుతున్నాయా? సింగిరెడ్డిపల్లి పేరుతో అనుమతులు పొంది జానంపేట పరిధిలో తవ్వకాలు జరుగుతున్నాయనే ఆరోపణల్లో వాస్తవమెంత? భూపతిరావుపేటలో డంపింగ్‌కు అనుమతులు ఉన్నాయా? ఈ ప్రశ్నలకు సంబంధిత శాఖల విచారణతోనే సమాధానం లభించనుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని, అక్రమాలు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



ఒకే సినిమాలో 16 పాత్రల్లో యోగిబాబు.. భార్యాభర్తలుగానూ!

ఇప్పటివరకూ ద్విపాత్రాభినయం, త్రిపాత్రాభినయం చేసిన నటులు, దశావతారాల్లో కనిపించిన హీరోలూ ఉన్నారు. అయితే ఓ హాస్య నటుడు ఒకే సినిమాలో ఏకంగా 16 పాత్రల్లో కనిపించనుండటం విశేషం. తెలుగు ప్రేక్షకులకూ సుపరిచితమైన ఆ తమిళ నటుడే యోగిబాబు 'జైలర్', 'జైలర్ 2' తదితర సినిమాల్లో తన కామెడీ టైమింగ్‌తో కడుపుబ్బా నవ్వించారు యోగిబాబు. ప్రభుదేవా కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'మూన్‌వాక్'లో ఆయన 16 పాత్రల్లో నటిస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. అయితే వీటిలో మరో సర్‌ప్రైజ్ కూడా ఉంది. అదేంటంటే, యోగిబాబు లేడీ గెటప్‌లో కనిపించనున్నారు. అంతేకాదు, ఆమె భర్త పాత్రనూ ఆయనే పోషిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. చిత్రబృందం తాజాగా పంచుకున్న ఓ పోస్టర్‌తో ఈ ప్రచారం మొదలైంది. ఫ్యామిలీ ఫొటోను తలపిస్తున్న ఆ పోస్టర్‌లో మహిళ పాత్రలో ఉన్న యోగిబాబు సోఫాపై కూర్చొని ఉండగా, తన పక్కనే కూర్చొని భుజంపై చేయి వేసి ఉన్న వ్యక్తి కూడా యోగిబాబే కావడం గమనార్హం. ఇది చూసిన నెటిజన్లు యోగిబాబు మరోసారి వినోదాలు పంచడం ఖాయమని అంటున్నారు.

ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతమందించడంతో పాటు ఓ అతిథి పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. ఫ్యామిలీ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాను క్రిస్మస్ కానుకగా డిసెంబరు 24న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.



శూర్పణఖగా ఎలా మారానంటే.. మేకప్ వీడియో పంచుకున్న రకుల్

'రామాయణ'లో రావణుడి సోదరి శూర్పణఖగా కీలక పాత్రలో కనిపించారు రకుల్ ప్రీత్ సింగ్ ఆమె నటనకు ప్రశంసలు వస్తున్నాయి. అయితే శూర్పణఖ పాత్ర మేకప్ కోసం ఎంతో కష్టపడాల్సి వచ్చిందని రకుల్ అన్నారు. పాత్రకు అనుగుణంగా స్కిన్ టోన్‌ను తీర్చిదిద్దడం మొదలుకొని, శిరోజాల అలంకరణ, ఆభరణాలు ధరించడానికి రోజూ నాలుగు గంటలు పట్టేదని ఆమె చెప్పారు. మధ్యలో కొన్ని నిమిషాలు మినహా అంతసేపూ కుర్చీలోనే కూర్చోవాల్సి వచ్చేదన్నారు. తన పాత్ర మేకప్‌నకు సంబంధించిన వీడియోను ఆమె ఈ సందర్భంగా పంచుకున్నారు. ఈ పాత్రకు రూపమిచ్చిన మేకప్ నిపుణులకు, కాస్ట్యూమ్ డిజైనర్లకు ధన్యవాదాలు తెలిపారు.

గ్రామీ అవార్డ్స్.. 'ధురంధర్ 2'కు నిరాశే..



ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన గ్రామీ అవార్డులపై ఆశలు పెట్టుకున్న బాలీవుడ్ చిత్రం 'ధురంధర్: ది రివెంజ్'కు నిరాశ ఎదురైంది. ఈ సినిమాకు మ్యూజిక్ విభాగంలో 2027 గ్రామీ అవార్డుల నామినేషన్లలో చోటు దక్కలేదు. ఏకంగా ఎనిమిది ఎంట్రీలను వివిధ విభాగాల్లో పరిశీలనకు పంపించినప్పటికీ.. తుది జాబితాలో ఒక్క పాటకు కూడా స్థానం లభించలేదు.

రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో నటించిన ఈ స్పై థ్రిల్లర్‌కు శాశ్వత్ సచ్‌దేవ్ సంగీతం అందించారు. సినిమాలోని పాటలు దేశవ్యాప్తంగా మంచి ఆదరణ పొందడంతో అంతర్జాతీయ స్థాయిలోనూ గుర్తింపు వస్తుందని చిత్రబృందం ఆశించింది. ఈ క్రమంలో పలు పాటలను గ్రామీ అవార్డుల కోసం వివిధ విభాగాల్లో సమర్పించింది. అయితే వీటిలో ఏ ఒక్కటీ తుది నామినేషన్లకు అర్హత సాధించలేదు.

మరోవైపు భారతీయ సంగీతానికి గ్రామీ నామినేషన్లలో ప్రాతినిధ్యం లభించింది. దేవన్ ఏకాంబరం, సుషా ఆలపించిన తమిళ పాట 'వరువాయి' బెస్ట్ గ్లోబల్ మ్యూజిక్ పెర్ఫార్మెన్స్ విభాగంలో నామినేషన్ దక్కించుకుంది. గ్రామీ చరిత్రలో నామినేషన్ పొందిన తొలి తమిళ పాటగా ఇది గుర్తింపు పొందింది. ఇక 2027 గ్రామీ నామినేషన్లలో బ్రిటిష్ గాయని రే 11 నామినేషన్లతో ముందంజలో నిలిచారు. 69వ గ్రామీ అవార్డుల ప్రదానోత్సవం 2027 ఫిబ్రవరి 7న లాస్ ఏంజెలెస్‌లో జరగనుంది.

'అలియాస్ రుక్మిణి'పై భారీ ఆశలు.. విడుదలకు ముందు శ్రీవారి సన్నిధిలో నితిన్



వరుస ఫ్లాపులతో సతమతమవుతున్న నితిన్ ఈసారి ఎలాగైనా హిట్ కొట్టాలని గట్టి పట్టుదలతో ఉన్నారు. ప్రస్తుతం ఆయన ఆశలన్నీ నాని నిర్మాణంలో తెరకెక్కుతున్న 'అలియాస్ రుక్మిణి'పైనే ఉన్నాయి. డిసెంబర్ 4న సినిమా విడుదల కానుండటంతో తాజాగా చిత్రబృందంతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనం అద్భుతంగా జరిగిందని తెలిపిన నితిన్.. తమ సినిమాను థియేటర్లలో తప్పకుండా చూడాలని అభిమానులను కోరారు. దీంతో 'అలియాస్ రుక్మిణి'తోనైనా నితిన్ బాక్సాఫీస్ వద్ద కమ్‌బ్యాక్ ఇస్తారా? అన్న ఆసక్తి నెలకొంది.

'అలియాస్ రుక్మిణి' ఇంట్రెస్టింగ్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కుతోంది. ఇందులో నితిన్ కృష్ణ అనే రచయిత పాత్రలో కనిపించనున్నారు. ఆయన రాసే రొమాంటిక్, బోల్డ్ నవలలు మాత్రం భార్య రుక్మిణి పేరుతో ప్రచురితమవుతుంటాయి. దీంతో అసలు రచయిత కృష్ణ అయినప్పటికీ, రుక్మిణి బెస్ట్ సెల్లింగ్ రచయిత్రిగా గుర్తింపు తెచ్చుకుంటుంది. ఇలా భార్య పేరుతో భర్త రచనలు చేయడం వెనుక ఉన్న కారణాలు, వారి మధ్య చోటుచేసుకునే ఆసక్తికర పరిణామాల చుట్టూ సినిమా కథ సాగనున్నట్లు ద్వారా తెలుస్తోంది. ఇక ఈ చిత్రంలో అఫియా సయ్యద్ రుక్మిణి పాత్రలో నటిస్తున్నారు. ప్రేమ, కామెడీ, భార్యాభర్తల మధ్య భావోద్వేగాలు, ఆసక్తికరమైన మలుపులతో దర్శకుడు మురళీ కాంత్ దేవసోత్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, 'రుక్కు రుక్కు రుక్మిణి' పాటకు మంచి స్పందన రావడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. నాని సమర్పణలో దీప్తి గంటా నిర్మిస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది.

నితిన్‌కు హిట్ తప్పనిసరి..

వరుస విజయాలతో కెరీర్ ప్రారంభించిన నితిన్‌కు ఇటీవల కాలంలో ఆశించిన హిట్స్ దక్కడం లేదు. 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్', 'మాచర్ల నియోజకవర్గం', 'రాబిన్‌హుడ్', 'తమ్ముడు' వంటి సినిమాలు నిరాశపరిచాయి. దీంతో తదుపరి చిత్రాల విషయంలో నితిన్ ఆచితూచి అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. బలమైన కథ, మంచి ఎంటర్‌టైన్‌మెంట్ ఉన్న సినిమాలకే ప్రాధాన్యత ఇస్తూ, బడ్జెట్ విషయంలోనూ జాగ్రత్తలు తీసుకుంటున్నారట. ఈ నేపథ్యంలో 'అలియాస్ రుక్మిణి' నితిన్‌కు కీలకంగా మారింది.

మాకు ఇది ప్రత్యేక సందర్భం.. ఒకేరోజు సినిమాల రిలీజ్‌పై దుల్కర్



మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ కథానాయకుడిగా నటించిన తెలుగు చిత్రం 'ఆకాశంలో ఒక తార'. ఈ నెల 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే అదే రోజు దుల్కర్ తండ్రి మమ్ముట్టి , ధనుష్ ప్రధాన పాత్రల్లో నటించిన తమిళ చిత్రం 'ఓఎం: చాప్టర్ 1' కూడా విడుదల కానుంది. 'ఆకాశంలో ఒక తార' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో దుల్కర్ మాట్లాడారు.

"ఒకే ఇంట్లో ఇద్దరు మలయాళ నటులు ఉండటం, ఒకరి తెలుగు సినిమా.. మరొకరి తమిళ చిత్రం ఒకే రోజు విడుదల కావడం ఆనందంగా ఉంది. మా ఇద్దరికీ ఇది ప్రత్యేకమైన సందర్భం. మా అమ్మ ఎక్కువగా నా సినిమాకే మద్దతు ఇస్తుంది. ఇన్నేళ్లుగా నటిస్తున్నా నాన్న సినిమాల గురించి ఆమె ఎప్పుడూ అడగలేదు. నాన్నకి కూడా నా సినిమానే ముఖ్యం. ఆయనకు నేను పెద్ద అభిమానిని. ముఖ్యంగా 'సియా' ఎంట్రీ పాట నాకు చాలా ఇష్టం. తెరపై నాన్నని ప్రత్యేకంగా చూపించిన ప్రతీసారి ఎంతో సంతోషిస్తా" అని తెలిపారు.

వాళ్ల రాకతో ఇంటి వాతావరణమే మారిపోయింది.. కోడళ్లపై అమల ప్రశంసలు

ఇక, రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్ 'ఓఎం' ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో ఈ చిత్రం రూపొందింది. ఇందులో ధనుష్, మమ్ముట్టి ప్రధాన పాత్రలు పోషించగా.. సాయిపల్లవి, శ్రీలీల, నసీరుద్దీన్ షా కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

అలాగే, పవన్ సాదినేని దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'ఆకాశంలో ఒక తార' ఇందులో దుల్కర్, సాత్విక వీరవల్లి జంటగా నటించగా.. త్రు తిహాసన్, రుహానీ శర్మ కీలక పాత్రలు పోషించారు.

అజిత్ 'డేర్ డెవిల్'లో విలన్‌గా కన్నడ సూపర్ స్టార్.. బాక్సాఫీస్ షేక్ అయ్యే మెగా కాంబో రెడీ!



కోలీవుడ్ స్టార్ హీరో తలా అజిత్ కుమార్ ఫ్యాన్స్ కు పూనకాలు తెప్పించే క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. ఆయన నటిస్తున్న లేటెస్ట్ చిత్రం 'డేర్ డెవిల్'లో మరో సెన్సేషనల్ స్టార్ చేరిపోయారు. కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్ ఈ సినిమాలో పవర్‌ఫుల్ విలన్‌గా కనిపించబోతున్నారు. ఇప్పటికే భారీ అంచనాలు నెలకొల్పిన ఈ సినిమాకు శివన్న ఎంట్రీతో మరింత క్రేజ్ పెరిగింది. అజిత్, శివరాజ్‌కుమార్ మధ్య వచ్చే సన్నివేశాలు వెండితెరపై ఏ రేంజ్‌లో ఉంటాయోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

దర్శకుడు అధిక్ రవిచంద్రన్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో శివరాజ్‌కుమార్ పాత్ర చాలా ప్రత్యేకంగా ఉండబోతోంది. అజిత్ వ్యక్తిగత మేనేజర్ సురేష్ చంద్ర ఈ విషయాన్ని ధృవీకరించారు. సినిమాలో శివన్న సాధారణ విలన్‌లా కాకుండా, అనేక కోణాలున్న శక్తివంతమైన ప్రతినాయకుడిగా కనిపిస్తారని వెల్లడించారు. ఈ పాత్రను దృష్టిలో పెట్టుకునే శివరాజ్‌కుమార్‌ను ఎంపిక చేసినట్లు తెలిపారు. అంతేకాదు, అజిత్‌కు శివన్న అంటే ఎంతో గౌరవమని, ఆయన స్క్రీన్ ప్రెజెన్స్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని పేర్కొన్నారు.

నవంబర్ 17 లేదా 18 నుంచి శివన్న షూటింగ్‌లో పాల్గొననున్నట్లు సమాచారం.. 'గుడ్ బ్యాడ్ అగ్లీ' తర్వాత అజిత్, అధిక్ రవిచంద్రన్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా ఇది. ఇప్పటికే నవంబర్ 2న ఈ మూవీ షూటింగ్ ప్రారంభమైంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో రాత్రివేళల్లో కీలక యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ సినిమాలో శ్రీలీల, ఉన్ని ముకుందన్, ప్రభు, పార్తిబన్, సునీల్, రెడిన్ కింగ్స్‌లీ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

ఈ సినిమాకు రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. అజిత్ భార్య షాలిని అజిత్‌కుమార్ తన బ్రేవ్‌హార్ట్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. నిర్మాతగా షాలినికి ఇదే తొలి సినిమా. సినిమాటోగ్రఫీని అభినందన్ రామానుజం, ఎడిటింగ్‌ను విజయ్ వేలుకుట్టి నిర్వహిస్తున్నారు. మరి ఈ ' డేర్ డెవిల్' బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో చూడాలి..

నేపాల్‌లో చావు అంచుల దాకా వెళ్లొచ్చా: అమితాబ్



బతికి బయటపడ్డామంటూ దిగ్గజ నటుడు అమితాబ్ బచ్చన్ ఇటీవల చేసిన పోస్టు పెద్ద ఎత్తున చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఆయన దేనినుద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారో తెలియనప్పటికీ, బాలీవుడ్ నటులకు గ్యాంగ్‌స్టర్ల బెదిరింపులు పెరుగుతున్న తరుణంలో, బిగ్‌బీ ఈ పోస్టు చేయడంతో అభిమానుల్లో ఆందోళన నెలకొంది. అయితే తాజాగా 'కౌన్ బనేగా కరోడ్‌పతి' కార్యక్రమంలో అమితాబ్ దీనిపై స్పష్టత ఇచ్చే ప్రయత్నం చేశారు. గతంలో ఓ సినిమా చిత్రీకరణ కోసం నేపాల్ వెళ్లినప్పుడు తనకు ఎదురైన ప్రమాదం గురించి ఆయన ఇందులో వెల్లడించారు.

"నేపాల్‌లో ఉన్నప్పుడు కయాకింగ్‌కు వెళ్దామని, అది చాలా అద్భుతంగా ఉంటుందని కొందరు చెప్పారు. మొదట నేను అంగీకరించలేదు కానీ ఆ అనుభూతి ఎలా ఉంటుందో చూద్దామన్న కోరికతో ఓకే చెప్పాను. కయాకింగ్ ప్రమాదకరమైన క్రీడ. చాలా చిన్నగా ఉండే ఆ బోటుపై జాగ్రత్తగా కూర్చొని తెడ్డు వేయడం ఎంతో కష్టంగా అనిపించింది. నేను బోటును ఓ వైపు మళ్లించాల్సి ఉండగా, పొరపాటున మరోవైపునకు తిప్పే యత్నం చేశాను. దీంతో ఆ బోటు తిరగబడి నీళ్లలో పడిపోయాను. పూర్తిగా మునిగిపోతున్నట్లు అనిపించడంతో ఊపిరి ఆడక చాలా భయపడ్డాను. అలాంటి పరిస్థితి ఎదురైతే రెండు చేతులు పైకెత్తి గట్టిగా ఊపాలని, అప్పుడు ఎవరైనా గమనించి సాయం చేస్తారని కొందరు ముందే చెప్పారు. దీంతో నేను చేతులు ఊపుతూనే ఉన్నాను కానీ ఎవ్వరూ నన్ను కాపాడేందుకు రాలేదు. ఇంకో విషయం ఏంటంటే, మా సినిమా హీరో కూడా మునిగిపోతూ ఇబ్బంది పడుతున్నాడు. అయితే అదృష్టవశాత్తు జలపాతం దగ్గర ఉన్న ఓ వ్యక్తి మా పరిస్థితిని గమనించి కాపాడటానికి ముందుకొచ్చాడు. మమ్మల్ని నీళ్లలోంచి బయటకు లాగడానికి వారు చాలా శ్రమించాల్సి వచ్చింది" అని అమితాబ్ వివరించారు. అయితే ఈ ఘటన ఏ సినిమా చిత్రీకరణ సమయంలో జరిగిందన్నది ఆయన వెల్లడించలేదు. నాలుగు దశాబ్దాల క్రితం 'కూలీ' సినిమాకు సంబంధించిన ఓ ఫైట్ సీన్ షూటింగ్‌లోనూ అమితాబ్ తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే.